ANDHRA JYOTI, VIJAYAWADA Regd.No [illegible] J 37

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

మీ కాటుండానికి ఉత్తమ కాలక్షేపసాధనం
వారం వారం తప్పక చదవండి.

వెల: 60 పైసలు

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones : 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

12/897

సంపుటి 16
సంచిక 64

విజయవాడ, సెప్టెంబరు 3, 1975 బుధవారం

6 పేజీలు
25 పైసలు

ట్రాక్టర్లు: ఇండియా ఎగుమతి

జైపూరు, సెప్టెంబరు 2— ట్రాక్టర్లకు కావలసిన ఫ్రంట్ యాక్సిల్స్‌ను ఉత్పత్తిచేయడంలో దేశం స్వయంసామర్థ్యాన్ని సాధించింది. హిందూస్థాన్ మెషిన్ టూల్స్ సంస్థ ఈ పరికరాన్ని తయారుచేస్తున్నది. రాజస్థాన్ వ్యవసాయ, పారిశ్రామిక సంస్థ నిర్వహిస్తున్న వ్యవసాయ పరికరాల ఫ్యాక్టరీ ఈ పరికరం సమానాను రూపాందించింది. ఇప్పటివరకు ట్రాక్టర్ల ఫ్రంట్ యాక్సిల్స్ చెకోస్లోవాకియా నుంచి దిగుమతి అవుతున్నాయి.

వినియోగదారుల సహకార సంస్థలద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ

ప్రస్తుత ఏర్పాట్లలో లోపాల సవరింపుకు ఏకైక మార్గమని రాష్ట్రపతి వివరణ

"అన్నయ్యగారికి కాఫీ కిటికీలో నుంచి అందిస్తున్నావేమిటి ?"

"ఆయనకు కళ్ళజబ్బు. రెండురోజులు జాగ్రత్తగా వుంటే మంచిదని !"

హైదరాబాద్‌లో కేంద్ర వాణిజ్య వాటిక భవనాలకు శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 2—ప్రస్తుత పంపిణీ విధానంలోని లోపాలను తొలగించడానికి, నిత్యావసర వస్తువులు న్యాయమైన దరకు ప్రజలకు లభ్యమయ్యేటట్టు చేయడానికి పెద్దఎత్తున వినియోగదారుల సహకార సంస్థలను ఏర్పాటు చేయాలని రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు కోరారు.

హుస్సేన్‌సాగర్ సమీపంలో 1.86 కోట్ల రూపాయల వ్యయంతో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిర్మించతలపెట్టిన కేంద్ర వాణిజ్య వాటిక భవనాలకు శంకుస్థాపనచేస్తూ రాష్ట్రపతి ఈ విషయం చెప్పారు.

"తప్పకుండ పంపిణీ విధానమే మన ఇబ్బందులకు కారణం. నిత్యావసర వస్తువులు న్యాయమైన దరలకు భాగ్యవంతులకు, పేదలకు అందే వ్యవస్థను మనం రూపొందించాలి" అని అహ్మద్ చెప్పారు.

నిర్మించ తలపెట్టిన ఈ వాణిజ్యవాటికలో నిత్యావసర వస్తువులు ప్రజలకు బోకుదరలకు లభ్యమయ్యేటట్టువుండాలని, లేకపోయినట్టయితే ఈ వాటికవల్ల ప్రయోజనం లేదని ఆయన అన్నారు.

నగరంలోని ప్రతి వార్డులోను నిత్యావసర వస్తువులు బోకుదరలకు లభ్యమయ్యేట్టుగా వినియోగదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

దేశంలో శాంతి, ప్రజలలో క్రమశిక్షణ అవసరం గురించి నొక్కి చెబుతూ, అందువల్ల సత్వర పురోగతి, అభివృద్ధి పుంజుకగలదని రాష్ట్రపతి చెప్పారు.

తొలుత ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు సభలో ప్రసంగిస్తూ, మునిసిపల్ కార్పొరేషన్ కార్యక్రమాల విస్తరణలో ఈ ఏర్పాటుచేయబోయే వాటికముఖ్యమైనదని అన్నారు.

మునిసిపల్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బాయుడు అంతకు ముందు రాష్ట్రపతికి, గవర్నర్ శ్రీ ఓబులరెడ్డికి స్వాగతం చెబుతూ, ఏర్పాటుచేయబోయే వాటిక విశేషాలను తెలియజేశారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం రెండు, మూడు దశలలో పూర్తిచేయడం జరుగుతుందని, 14 అంతస్తుల ఉన్నత భవనం నిర్మిస్తారని, కారుల పార్కింగ్ సౌకర్యం వుంటుందని ఆయన తెలియజేశారు. సదస్సులు, గోష్ఠులు ఏర్పాటుకు పెద్ద హాలు వుంటుంది. 100 గదులు గల రిజిస్టర్ హోటల్ వుంటుంది. తపాలా కార్యాలయం, బ్యాంకి, క్యాంటీన్ వంటి ఇతర సౌకర్యాలు కూడా వుంటాయని శ్రీ సుబ్బాయుడు తెలియజేశారు.

మునిసిపల్ కార్పొరేషన్ కేంద్ర కార్యాలయం ప్రస్తుతం పురాతన, చారిత్రక భవనంలో వున్నదని, దానిని కూడా ఈ కొత్త వాటికకు మార్చాలని తలపెట్టినట్టు కూడా ఆయన తెలియజేశారు.

కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎన్. ఆర్. లూథర్ వందన సమర్పణ చేశారు.

విజయవాడ విద్యాధరపురం వద్ద సోమవారంనాడు రెండు లారీలు ఢీకొని వాటిలో ఒకటి కృష్ణలో పడబోయి ఆగినప్పటి దృశ్యం

పశ్చిమ జర్మనీ నుంచి 200 కోట్ల మేరకు సహాయం

ఈ ఏడాది లభించనున్నట్టు కాన్సుల్ జనరల్ వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 2— పశ్చిమ జర్మనీ నుంచి ఈ ఏడాది ఇండియా అందుతున్న సహాయం 200 డాలర్లకు చేరిందని దక్షిణ భారత దేశానికి పశ్చిమ జర్మనీ కాన్సుల్ జనరల్ డిట్రిచ్ వెంట్లాఫ్ తెలియజేశారు.

ఆయన నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, నేటి వరకు ద్వైపాక్షిక ఋణాలలో మూడింట ఒక వంతు, సాంకేతిక సహాయంలో పదిశాతం పశ్చిమ జర్మనీ నుంచి ఇండియాకు లభించిందని చెప్పారు.

అంటే 1957 నుంచి 1975 వరకు పశ్చిమ జర్మనీ 640 పశ్చిమ జర్మనీ మార్కులు (సుమారు 210 కోట్ల రూపాయలు) ఇండియాకు ఇచ్చిందన్నమాట.

ఈ విధంగా ఇండియాకు సహాయం చేస్తున్న దేశాలలో పశ్చిమ జర్మనీ అమెరికా తర్వాత స్థానం ఆక్రమిస్తున్నది.

ఈ ఏడాది కూడు ఇచ్చే ఋణాలు 120 కోట్ల రూపాయలు వుంటాయని ఆయన అన్నాడు. గత ఏడాదికన్నా ఇది 50 లక్షల రూపాయలు ఎక్కువ.

ఈ సహాయంలో 40 శాతం ఋణ విమోచనకు పోయింది.

యంత్ర పరికరాల దిగుమతికి ఇచ్చే ఋణాలను ఈ ఏడాది రెట్టింపు చేశారు.

సాంకేతిక సహాయం నిమిత్తం 9.3 కోట్ల జర్మనీ మార్కులు ఇస్తారు.

ట్రూట్‌స్కియెట్ మంత్రుల బర్తరఫ్

కొలంబో, సెప్టెంబరు 2—శ్రీలంకలో శ్రీమతి సిరిమావో బండారనాయకే నాయకత్వాన అధికారంలో వున్న మిశ్రమ మంత్రివర్గంనుంచి ముగ్గురు ట్రాట్‌స్కియెట్ మంత్రులను నిన్న రాత్రి ప్రెసిడెంట్ విలియం గోపల్లవ బర్తరఫ్ చేశారు. దీనితో మూడు వారాలుగా కొనసాగుతున్న రాజకీయ సంక్షోభం సమసిపోయింది.

బర్తరఫ్ అయిన ముగ్గురు మంత్రులలో ట్రాట్‌స్కియెట్ నాయకుడు డాక్టర్ ఎన్. ఎం. పెరేరా, ఉపనాయకుడు డాక్టర్ కార్విన్ ఆర్. డి. సిల్వా, పార్టీ సిద్ధాంతకర్త వెస్లీ గోనవర్దనే వున్నారు. వీరి అధీనంలో ఆర్థిక, రాజ్యాంగ వ్యవహారాలు, రవాణా మంత్రిత్వ శాఖలు వుండేవి.

ఇట్టి అత్యావశ్యకమైన పరిణామం జరగడంతో మూడు పార్టీలతో కూడిన యునైటెడ్ ఫ్రంట్ విచ్ఛిన్నమైంది. ఈ ఫ్రంట్‌లో మొత్తం 114 మంది సభ్యులు వుండేవారు. పదిహేడుమంది సభ్యులుగల ట్రాట్‌స్కియెట్‌లంక సమ సమాజ్ పార్టీ చీలిపోవడంతో ఫ్రంట్ బలం 97కు తగ్గిపోయింది.

తెలుగుభాషాభివృద్ధికి ఆంధ్రభాషానిలయం కృషి

75వ స్థాపన దినోత్సవసభలో పలువురి ప్రశంస

('ఆంధ్రజ్యోతి' ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 2—శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయం "తరతరాల తెలుగుజాతి వైభవం"లోని ఒక భాగమని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ప్రశంసించారు.

నిన్న సాయంత్రం భాషానిలయం 75వ స్థాపన దినోత్సవానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. యాంత్రిక గ్రంథాలయ శాఖ మంత్రి శ్రీ సిహెచ్. దేవానందరావు అధ్యక్షతవహించారు.

తెలుగుజాతికి పెలుగైన వారెందరికో భాషానిలయం వేదికై, అయిదు కోట్ల ఆంధ్రులకు ఐక్యతకు పాదులువేసింది. ఈ వేదిక ముందు తరాలకు స్ఫైతం మూతనస్ఫూర్తి ఇచ్చేందుకు వీలుగా భద్రపరచేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు కావలసిన సహాయ సహకారాలు అందివ్వగలదని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు.

తెలుగు భాష చిరస్థాయిగా వర్ధిల్లేందుకు తెలుగువారంతా కలిసికట్టుగా ఉద్యమించాలనే దూరదృష్టితో, విశాల దృక్పథంతో ఈ భాషా నిలయం పుట్టిననాటి నుంచి కృషి చేస్తున్నందుకు ముఖ్యమంత్రి అభినందించారు.

శ్రీ దేవానందరావు

శ్రీ దేవానందరావు ప్రసంగిస్తూ నిజాం రాష్ట్రంలోని మొట్టమొదటిగ్రంథాలయమైన ఈ భాషా నిలయం తెలుగు భాషా వికాసానికి అమోఘమైన కృషి చేసిందన్నారు. తెలుగువాళ్ళంతా మాతృభాషను గౌరవించడం నేర్చుకోవాలి. దాని అభివృద్ధికి కంకణధారులై ముందుకు నడవాలని కూడా ఆయన అన్నారు.

శ్రీ వావిలాల

అధికార భాషా కమిషన్ అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ఈ సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఆయన ప్రసంగిస్తూ తెలుగు భాషా వ్యాప్తికి, తెలుగు ప్రజల సమైక్యతకు దోహదం చేస్తూ భాషా నిలయం చేసిన చరిత్రాత్మక కృషిని ప్రశంసించారు.

ప్రముఖ కవి డాక్టర్ దాశరథి మాట్లాడుతూ ఈ నిలయం చేయూతతో ఎందరో మేధావులు తయారయ్యారని, మరెన్నో విద్యా సంస్థలు లవిర్భవించాయన్నారు. ఆరోగ్యకరమైన సూత్రాలతో వెలసిన ఈ సంస్థ అవరణలో నిలబడితే నే సూతనోత్సాహం కలుగుతుందన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ బి. రామరాజు ప్రసంగిస్తూ, జాతీయ, రాజకీయ, సాంఘిక, సాహితీ సాంస్కృతిక ఉద్యమాలకు భాషానిలయం నూతనస్ఫూర్తి నిచ్చిందన్నారు.

శ్రీ ఎ. సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్ర భాషకు అనేక ముఖ్య సేవచేసిన ఈ నిలయం ఒక జీవనది అన్నారు.

తొలుత భాషానిలయం అధ్యక్షుడు శ్రీ కె. వాసుదేవరావు సభకు స్వాగతం పలికారు. గౌరవ కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నరసింహారావు భాషా నిలయం సంక్షిప్త చరిత్రను వివరించారు. శ్రీ "లహరి" నిలయంపై "నీరాజనం" అనే గేయం చదివారు. శ్రీ అక్కిరాజు జనార్దనరావు వందన సమర్పణ చేశారు.

15 మంది పోలీసు ఆఫీసర్లకు నిర్బంధ రిటైర్‌మెంట్

హైదరాబాద్, సెప్టెంబరు 2— అవినీతి పరులు, అసమర్థులైన అధికారులను సర్వీసునుంచి తొలగించాలన్న కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పోలీసు శాఖలో 15 మంది గెజిటెడ్ ఆఫీసర్లను నిర్బంధంగా రిటైర్ చేశారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ కె. రామచంద్రారెడ్డి నేడిక్కడ ఒక ఇంటర్వ్యూలో ఆ విధంగా నిర్బంధంగా రిటైర్ చేసిన ఆఫీసర్లలో కమాండెంట్ ర్యాంక్ ఆఫీసరు, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్‌కూడా వున్నారని తెలియజేశారు.

రిటైరు చేయవలసిన ఐ. పి. ఎస్. ఆఫీసర్ల జాబితాపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేయవలసివుందని ఆయన చెప్పారు.

ప్రభుత్వం తొలగించిన 15 మంది డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్లలో ఈ క్రిందివారు వున్నట్లు తెలుస్తున్నది:

అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ రామరాజు, శ్రీ దేవేంద్రరావు, డి.ఎస్.పి. లు నరసింహారెడ్డి, శ్రీ పేల్, శ్రీ ఇంద్రారెడ్డి, శ్రీ ఉమామహేశ్వరరావు, శ్రీ యాదగిరి.

పెట్రోలు దిగుమతి దేశాల సహాయ నిధి కొనసాగింపు

ప్రపంచం బ్యాంకి, ద్రవ్యనిధి సంయుక్త సమావేశంలో శ్రీ సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

వాషింగ్టన్, సెప్టెంబరు 2—పెట్రోలియం దిగుమతి చేసుకొనే దేశాలకు తోడ్పాటుకై ఏర్పాటు చేసిన ప్రత్యేక నిధి కొనసాగింపు విషయంలో అనిశ్చిత పరిస్థితి తొలగించాలని, పరికొన్ని సంవత్సరాలపాటు దానిని కొనసాగించాలని భారత ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు.

ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

విదేశీ మారకద్రవ్యం చెల్లింపులలో చిక్కుల నెదుర్కొంటున్న దేశాలకు సహాయపడే ఈ సదుపాయాన్ని కొనసాగించే విషయమై వెంటనే సంప్రదింపులు ప్రారంభించాలని అందులో వర్ధమాన దేశాలకు ప్రత్యేక సదుపాయం కల్గించాలని సుబ్రహ్మణ్యం కోరారు.

ఈ రెండు సంస్థల డైరెక్టర్ బోర్డులలో భారతదేశ ప్రతినిధి అయిన శ్రీ సి. సుబ్రహ్మణ్యం, ప్రపంచం ప్రత్యేకించి వర్ధమాన దేశాలు ఎదుర్కొంటున్న ఆర్థిక, ద్రవ్య సమస్యలను వివరించారు.

గ్రామీణ ప్రాంతాలలోని ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇచ్చినందుకై ప్రపంచం బ్యాంకు అధ్యక్షుడిని ప్రశంసించారు.

"మా దేశంలో అత్యధిక సంఖ్యలో గ్రామాలలో నివసించే ప్రజల స్థితిగతులు మెరుగుదలకు మే మెప్పుడూ ప్రాధాన్యం ఇస్తూనే వచ్చాము" అని ఆయన అన్నారు.

బొంబాయిలో కుంభవృష్టి: రాకపోకలకు అవరోధం

బొంబాయి, సెప్టెంబరు 2—ఈ సంవత్సరం వర్షాకాలంలో ఎన్నడూ కురవనంత భారీవర్షం కురవడంవల్ల ముఖ్యమైన రోడ్లు, రైలుమార్గాలలో సహా సెంట్రల్ బొంబాయిలోని పెక్కు ప్రాంతాలు వర్షపు నీటిలో మునిగిపోవడంతో బొంబాయి నగరానికి, ఆ నగర శివార్లకోసు దేశంలోని ఇతర ప్రాంతాలతోను రోడ్డు, రైలు సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి.

నేటి ఉదయం 8-30 గంటలతోపూర్తి అయిన రెండున్నర గంటలలోనే 10.5 సెంటీ మీటర్ల వర్షం (సుమారు ఎనిమిది దుక్కులు) పడింది. నేటి ఉదయం 8-30 గంటలతో అంతమైన 24 గంటలలో 175 మిల్లి మీటర్ల (14 దుక్కులు) వర్షంపడినట్లు కొలాబా అబ్జర్వేటరీ రికార్డు చేసింది. మలబార్ హిల్ ప్రాంతంలో 18.1 సెంటిమీటర్లు, వర్లీ ప్రాంతంలో 21 సెంటిమీటర్ల వర్షంపడింది.

రైలుమార్గాలు మొకాలి లోతు నీటిలో మునిగివున్నందున పశ్చిమ, సెంట్రల్ రైల్వేల శివారు రైళ్ళను నేటి ఉదయం నుంచి పూర్తిగా రద్దుచేశారు.

నగర తూర్పు ప్రాంతంలోని లామింగ్టన్ రోడ్డు, నాయర్ ఆస్పత్రి, కాలాచౌకి, లాల్‌బాగ్, దాదర్, సియాన్ రోడ్డు, పశ్చిమ ప్రాంతంలోని నానాచౌక్, టారిడియో హాజీఅలీ, వర్లీ మొకాటిలోతు నీటిలో మునిగి వుండడంతో వందలాది కార్లు, ఇతర వాహనాలు వాన నీటిలో చిక్కుకుపోయాయి.

సెంట్రల్ రైల్వేలో మడీద్-బైకుల్లాం మధ్య ప్రధాన రైలు మార్గాలు నీటిలో మునిగిపోయాయి. సాండ్రస్టు రోడ్డులో గోడకూలిపడి మార్గానికి అడ్డంకి ఏర్పడింది.

హార్బరుప్రాంతంలో సెవ్రీ, కాటన్ గ్రీన్‌ల మధ్య మార్గం కూడా నీట మునిగిపోయింది.

సెంట్రల్ రైల్వే మెయిన్‌లైన్‌లో విక్టోరియా టెర్మినస్, కుర్లా మధ్య రైలు సర్వీసులను రద్దుచేశారు.

మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్, బొంబాయి మిరాజ్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళు మూడు, నాలుగు గంటలమధ్య ఆలస్యంగా బయలుదేరి వెళ్ళాయి. బొంబాయి-పూనా దక్కను ఎక్స్‌ప్రెస్, బొంబాయి-మన్మాడ్ ప్యాసింజరు రైళ్ళను రద్దుచేశారు.

జౌరా-బొంబాయి ఎక్స్‌ప్రెస్, మెయిల్ రైళ్ళను, బొంబాయి వచ్చేదక్కనుక్వీన్‌ను దాదర్‌వద్ద నిలిపివేశారు. కొల్హాపూరు నుంచి వచ్చే మహాలక్ష్మి ఎక్స్‌ప్రెస్‌ను కుర్లావద్ద నిలిపివేశారు.

పూనా-బొంబాయి ప్యాసింజరును రద్దు చేశారు.

పశ్చిమ రైల్వేలో, గ్రాంట్ రోడ్డు-మాతుంగా మధ్య 10 కిలోమీటర్ల రైలు మార్గం పలుచోట్ల మునిగిపోయింది. అహ్మదాబాద్ ప్యాసింజర్, బరోడా ప్యాసింజరు రైళ్ళను రద్దు చేశారు.

బొంబాయివచ్చే ఫ్రాంటియర్ మెయిల్, సౌరాష్ట్ర మెయిల్, రాజధాని ఎక్స్‌ప్రెస్, ఫ్లయింగ్ రాణీ రైళ్ళను బొంబాయికి ఉత్తరంగా వివిధ స్టేషన్‌లలో నిలిపివేశారు.

నగరంలోని చర్చిగేట్, చర్నిలమధ్య బంద్రా, విరార్‌లమధ్య షటిల్ సర్వీసులను నడుపుతున్నారు.

నగరంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన చిన్నచిన్న ప్రమాదాలలో నలుగురు గాయపడినట్లు అగ్నిమాపకదళవాదు తెలియజేశారు. వారిని ఆస్పత్రిలో చేర్చారు.

విద్యుదాఘాతంవల్ల ఒకని మృతి

సెంట్రల్ బొంబాయిలోని కాలా చౌకీ వద్ద విద్యుత్‌ఘాతానికి ఒకడు చనిపోయినట్టు పోలీసులు తెలియజేశారు.

ఆఫీసులలోను, ఫ్యాక్టరీలలోను ఉద్యోగుల హాజరు తక్కువగావుంది.

పల్లపు ప్రాంతాలన్నీ మునిగిపోవడంతో గుడిసెలవారు బాగా దెబ్బతిన్నారు. అటువంటి ప్రాంతాలలో దుకాణాలలోని వస్తువులు చెడిపోయాయి.

ఈ వర్షాకాలంలో మొత్తం ఇంతవరకు 2341 మిల్లీమీటర్ల వర్షం పడింది. ఇది మామూలు కంటే 313 మిల్లీమీటర్లు ఎక్కువ.

ఆర్.టి.సి.కి 4 కోట్ల లాభం

1974-75లో వచ్చినట్టు శ్రీ నరసింగరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, సెప్టెంబరు 2— 1974-75లో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ నాలుగు కోట్ల మేరకు లాభం ఆర్జించినట్టు ఆ సంస్థ చైర్మన్ శ్రీ నరసింగరావు వెల్లడించారు.

ఆయన నిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ ఈ ఏడాది 250బస్సు రూట్లను జాతీయం చేసినట్టు చెప్పారు.

అన్ని యాత్రా స్థలాలనుంచి తిరుపతికి, ఇతరచోట్లకు అంతర్ రాష్ట్ర బస్సులను నడపడానికి రోడ్డు రవాణా సంస్థ తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలతో ఒప్పందాలు కుదుర్చుకొన్నట్టుకూడా ఆయన చెప్పారు. విద్యార్థులను, విజ్ఞాన యాత్రలకు, ఇతరయాత్రలకు తీసుకొని వెళ్ళడానికి 60 మినీ బస్సులను ప్రవేశపెట్టినట్టుకూడా ఆయన చెప్పారు.

భవిష్యత్తులో తిరుపతిబస్సు స్టాండులో ప్రయాణీకులసామగ్రి భద్రపరచు కొనడానికి ఏర్పాట్లుకూడా చేయగలమని శ్రీ నరసింగరావు తెలియజేశారు.

డిసెంబరులోగా రెవిన్యూ బోర్డు రద్దు సమస్యపై నివేదిక

హైదరాబాద్, సెప్టెంబరు 2— రాష్ట్రంలో రెవిన్యూబోర్డు రద్దుసమస్యను పరిశీలించడానికి నియమించిన రిటైర్డ్ ఐ. సి. ఎస్. ఆఫీసరు శ్రీ కైవార్ తమ నివేదికను డిసెంబరు నెలాఖరులోపల సమర్పిస్తారని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ జె.వెంగళరావు నేడిక్కడ విలేకరులతో చెప్పారు.

లండన్‌లో బంగారం ధర విపరీతంగా తగ్గుదల

లండన్, సెప్టెంబర్ 2— అంతర్జాతీయ ద్రవ్యనిధి భారీఎత్తున బంగారాన్ని విక్రయించగలదన్న వార్తల దృష్ట్యా లండన్ మార్కెట్‌లో బంగారం ధర ఎన్నడూలేనంత తక్కువ స్థాయికి పడిపోయింది. ఔన్సు బంగారం ధర 5.25 డాలర్లకు తగ్గి 153.5 డాలర్ల స్థాయికి పడిపోయింది.

రాష్ట్రంలో మిగులు భూముల లెక్కలు వచ్చే మార్చికిపూర్తి

—ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 2—భూకమతాల పరిమితి చట్టం క్రింద మిగులు భూముల లెక్కల పేరాలు వచ్చే సంవత్సరం మార్చి నెలాఖరుకు పూర్తికావచ్చునని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడిక్కడ చెప్పారు.

రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి, న్యాయశాఖ మంత్రి శ్రీ అనిఫ్ పాషా, రెవిన్యూ అధికారులతో భూకమతాల పరిమితి చట్టం అమలు పురోగతిని గురించి చర్చలు జరిపిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఈ విషయం చెప్పారు. చట్టం అమలును త్వరితంచేయడానికి ప్రాంతీయ సమావేశాలు జరపాలని తాను సూచించినట్టు శ్రీ రావు తెలియజేశారు.

మంత్రులు, లెజిస్లేటర్లలోసహా వివిధ వ్యక్తులు స్వచ్ఛందంగా అప్పగించిన భూములను పరిశీలించవలసిందని అట్టి క్రింద ఏర్పాటు చేసిన ట్రిబ్యునల్స్‌ను కూడా కోరినట్టు ఆయన చెప్పారు.

మిగులు భూముల పంపిణీకి అర్హులైన వ్యక్తుల జాబితాలను గ్రామాలవారీగా రెవిన్యూ అధికారులు తయారుచేస్తున్నారని ముఖ్యమంత్రితెలియజేశారు. మిగులు భూముల పంపిణీ వచ్చే సంవత్సరంలో చేపట్టడం జరుగుతుందని శ్రీ వెంగళరావు అన్నారు.

భూమి లేని పేదలకు పంపిణీచేయడానికి 10 లక్షల ఎకరాల భూమి మిగులు వుంటుందని ప్రభుత్వం భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారని పి.టి.ఐ. వార్తా సంస్థతెలియచేసింది. ఇంతవరకు సుమారు 2000 ఎకరాల భూమి స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగించినట్టుకూడా ఆయన తెలియచేశారు.

రాష్ట్రంలో మొత్తం 4.8 లక్షల డిక్లరేషన్లుదాఖలు చేసినట్టు ఆయన చెప్పారు.

రెండు మూడు నెలలలో టుబాకో బోర్డు ప్రారంభం

గుంటూరులో కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 2— మరి రెండు,లేక మూడు నెలల లోపలే పొగాకు సాగుచేసే రైతుల కలలపంట టుబాకో బోర్డు పూర్తిస్వరూపంలో ప్రజలముందుకు వస్తుందని నేటి ఉదయం ఇక్కడ కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, గృహకల్పన శాఖల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య అన్నారు.

నిన్నరాత్రి "గోల్కొండ ఎక్స్‌ప్రెస్"లో హైదరాబాద్‌నుంచి విజయవాడకు వచ్చిన శ్రీ రఘురామయ్యకు రైల్వేస్టేషన్‌లో శాసనసభ్యులు శ్రీ యడ్లపాటి వెంకటరావు, గుంటూరు జిల్లా కాంగ్రెసు నాయకులు శ్రీ చేబ్రోలు హనుమయ్య, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఉన్నవ చిన్నయ్య, జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శ్రీ పుల్లెల దశరథరామయ్య, గుంటూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శ్రీసక్కుర్రి రామయ్య తెనాలి మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు శ్రీ అలపాటి సూర్యనారాయణ, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ గొలి వీరాంజనేయులు తదితరులు ఘనంగా స్వాగతం ఇచ్చారు.

నేటి ఉదయం "ఆంధ్రజ్యోతి" ప్రతినిధితో స్థానిక అతిథి గృహంలో ప్రత్యేక ఇష్టాగోష్ఠిలో మువ్వటిస్తూ కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, పొగాకు ఉత్పత్తిదారుల సంఘం ప్రయోజనాలను కాపాడుతూ, ఉత్పత్తిచేసిన పొగాకును విక్రయించేసి, సరసమైన దరలు లభించేట్టు చూడడమే టుబాకో బోర్డు ప్రధాన లక్ష్యమన్నారు.

జాతీయ, అంతర్జాతీయావసరాలను ఈ బోర్డు అంచనావేస్తుందని, అందుకు దేశంలో, విదేశాలలో మార్కెట్ సర్వేను ఈ బోర్డు నిర్వహిస్తుందని, రైతులకు పొగాకు మార్కెట్ అవకాశాలను తెలియచెస్తుందని, పొగాకు సాగుకు ముందుగానే పొగాకు అమ్మకానికి ఎంత ఉత్పత్తి అవసరమో రైతులకు సలహాలు నిస్తుందని, ఈ విధమైన సలహాలను కాక, రైతులు ఉత్పత్తిచేసిన పొగాకు మొత్తం మంచో పాడైనా, అ తదుపరి న్యూఢిల్లీ వెడతారు. నాలుగవ తేదీ రేపల్లె కార్యక్రమం రద్దయినది.

ఈ విధమైన టుబాకో బోర్డు ఏర్పాటుతో పొగాకు ఉత్పత్తిదారులు గుర్తుపెట్టుబడిదారీ కంపెనీల చేతులలో బలి అవకుండా వుండడానికి అవకాశాలు ఏర్పడతాయని ఆయన స్పష్టీకరించారు.

ప్రస్తుతం రైతులవద్ద పది మిలియన్‌ల కిలోల పొగాకు మిగులు కాని పరిస్థితులు వున్నాయని, ఈ విధమైన క్లిష్ట పరిస్థితుల నివారణకు, రైతుల సంరక్షణకు టుబాకో బోర్డు ఉపకరిస్తుందని శ్రీ రఘురామయ్య విశదీకరించారు.

ప్రధానికి మద్దతు

ఈ సంస్కరణల చట్టాలను దేశవ్యాప్తంగా అమలు జరుపుతున్నామని, మిగులు భూములను కాలాతీతం చేయకుండా భూమిలేని బలహీనవర్గాలకు పంచడానికి మన రాష్ట్రప్రభుత్వంతోసహా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైన కృషిచేస్తున్నాయని శ్రీ రఘురామయ్య తెలియచేశారు.

దేశంలో అందరు కష్టించి పనిచేసి, సమసమాజాన్ని సృష్టించవలెనని, 'దున్నేవానిదే భూమి''. 'కృషిచేసే కార్మికునిదే కార్ఖానా' అనే లక్ష్యంతో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వంలో దేశం ముందుకు సాగిపోతున్నదని, కనుక, ప్రధాని నూతన ఆర్థిక కార్యక్రమాన్ని శీఘ్రంగా అమలుచేయడానికి అన్ని వర్గాలవారు పూర్తిగా సహకరించవలెనని కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

శ్రీ రఘురామయ్య నేడు గుంటూరులో ప్రధాని నూతన ఆర్థిక కార్యక్రమం అమలుజరుగుతున్న రీతి గురించి జిల్లా అధికార, అనధికారులతో నిర్విరామంగా చర్చలుజరుపుతున్నారు.

కార్యక్రమం మార్పు

లోగడ ప్రకటించినట్టు కాక శ్రీ రఘురామయ్య రేపురాత్రి రేపల్లెనుంచి బయలుదేరి హైదరాబాద్‌కు వెళ్ళనాలుగవతేదీన దిల్లీ అసోసియేషన్ కార్యక్రమంలో పాల్గొని, అ తదుపరి న్యూఢిల్లీ వెడతారు. నాలుగవ తేదీ రేపల్లె కార్యక్రమం రద్దయినది.

1975 సెప్టెంబర్ 3 బుధవారం	1975 సెప్టెంబర్ 4 గురువారం
శ్రీ రాక్షస నామ సంవత్సర శ్రావణ బ॥ ద్వాదశి: ఉ॥ 7-26పు॥వ్యయం: రా॥ 9-10 దు॥కం: ఉ॥ 6-44 నుంచి 8-12 వరకు	శ్రీ రాక్షస నామ సంవత్సర శ్రావణ బ॥త్రయోదశి:ఉ॥ 8-16 ఆశ్లేష:రా॥6-42వరకు తె॥ 4-45 వ: ఉ॥8.44 మొ 10-10 కు తె॥ 5-18 నుంచి

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

సినాయ్ ఒప్పందం

అది పరిమితమైన ఒప్పందమే, తాత్కాలికమైన ఒడంబడికే. దానివల్ల పశ్చిమాసియా ప్రతిష్టంభనలో వీసమైనా మార్పు రాబోవడం లేదు.

అయినా, సోమవారంనాడు ఈజిప్టు, ఇజ్రాయెల్ సంతకాలు పెట్టిన సినాయ్ ఒప్పందం హర్షించదగింది, సమర్థించదగింది. దీనికి రూపకల్పనచేసి సాధించిన అమెరికన్ విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్‌ను, ఆయన కృషికి సహకరించిన ఇజ్రాయెల్ ప్రధాని రాబిన్‌ను, ఈజిప్టు ప్రెసిడెంట్ సాదత్‌ను అభినందించాలి.

ఈ ఒప్పందాన్ని ఇరాక్ వ్యతిరేకించింది, లిబియా నిరసించింది. పాలస్తీనా విమోచన సంస్థ విషయం చెప్పనక్కరలేదు. తమను కాదని ఏ అరబ్ రాజ్యం ఏ ఒప్పందాన్ని ఇజ్రాయెల్‌తో కుదుర్చుకున్నా అది తిరస్కరిస్తుంది. అసలు ఈ ఒప్పందం కుదరకుండా చేయడానికి ఒక వంక చర్చలు జరుగుతుండగానే పాలస్తీనా గెరిల్లాలు ఇజ్రాయెలీ స్థావరాలపై దాడులు సాగించారుకూడా.

అయినా–పశ్చిమాసియాలో సుస్థిరశాంతిని సాధించలేకపోయినా–రక్షణ యుద్ధ ప్రమాదాన్ని నివారించగలిగినందుకు ఈ ఒప్పందాన్ని ఆహ్వానించాలి.

ఇంతకుముందే ఇజ్రాయెల్ తాను 1967 నాటి యుద్ధంలో ఆక్రమించిన సినాయ్ భూభాగంలో కొంతమేరనుంచి ఉపసంహరించుకున్నది. ఇప్పుడు మరికొంత భూభాగాన్ని అది ఖాళీచేసి ఈజిప్టుకు అప్పగిస్తున్నది. ఈ భూభాగంలోనే కీలకమైన ఖిట్లా, గిద్దీ కనుమ లున్నాయి, అబూ రుడీస్ పెట్రోలియం గనులున్నాయి. తమ రెండు సైనిక శ్రేణుల మధ్య శాంతిని కాపాడ్డానికి రెండు వందల మంది అమెరికన్ సాంకేతిక నిపుణుల వియామకానికి కూడా రెండు దేశాలు అంగీకరించాయి.

ఇజ్రాయెల్ ఉపసంహరణకు ప్రతిఫలంగా ఈజిప్టు తన సూయెజ్ కాల్వలో ఇజ్రాయెల్ నౌకల రాకపోకలను, సైనికేతర సామగ్రుల రవాణాను అనుమతిస్తుంది. సమితి శాంతి పర్యవేక్షక దళం గడువును ఏటేటా కనీసం మూడేళ్లపాటు పొడిగిస్తుంది. ఇజ్రాయెల్‌పై బలప్రయోగం చేయబోనని, శాంతియుతంగానే సమస్య పరిష్కారానికి యత్నించగలననికూడా ఈజిప్టు అంగీకరించింది.

పశ్చిమాసియా సమస్యలో సినాయ్ రంగం ముఖ్యమైనదైనా, అది ఒక అంశం మాత్రమే. ఇంకా, ఇజ్రాయెల్ ఆక్రమణలో వున్న సిరియా, జోర్డాన్ భూభాగాలున్నాయి. పాలస్తీనా ప్రజలకు శాశ్వత పునరావాస కల్పన సమస్య వున్నది. అసలు ఇజ్రాయెల్ మనుగడను లిబియావంటి తీవ్రవాదపు అరబ్ దేశాలు హృదయపూర్వకంగా అంగీకరించవలసిన అవసరంకూడా ఇంకా మిగిలే వున్నది. ఇవన్నీ పరిష్కారం కాకుండా, పశ్చిమాసియాలో శాశ్వత, సుస్థిరశాంతి నెలకొనడం కల్ల. ఇందుకే సినాయ్ ఒప్పందంపై సంతకాలు జరిగిన సందర్భంలో ప్రెసిడెంట్ సాదత్ ఇదే విధమైన ఒప్పందాలు సిరియా, జోర్డాన్‌ల విషయంలో కూడా జరగాలని, పాలస్తీనా ప్రజల సమస్యను పరిష్కరించాలని ఉద్ఘాటించారు.

పశ్చిమాసియాలో చాలా క్లిష్టమైన అంశాలు ఇవే. ఇజ్రాయెల్ తనకు పూర్తి భద్రత కలిగించగల సరిహద్దులను తిరిగి నిర్ణయిస్తేగాని అరబ్ భూభాగాలను ఖాళీ చేయబోనని చెబుతున్నది. ఒకవేళ ఆ విధంగా కొత్త సరిహద్దులకు అరబ్ రాజ్యాలను ఒప్పించినా, పాలస్తీనా ప్రజల సమస్య ఏ విధంగా పరిష్కారంకాగలదో ప్రస్తుతం ఎవరికీ అంతుపట్టడం లేదు. ఏమైనా, ఇది ఓర్పుతో, నేర్పుతో అన్ని పక్షాలవారు సామరస్యపూర్వకంగా చర్చలద్వారా పరిష్కరించవలసిన సమస్య.

శ్రీ కమలాపతి త్రిపాఠి పరిపాలనా పాటవం

[నేడు రైల్వే మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి 71 వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము—ఎడిటర్]

రాజకీయ రంగంలో పండిత కమలాపతి త్రిపాఠి లబ్ధప్రతిష్ఠులు. ఉన్నతాదర్శాలను సాధనకై అనవరతం కృషి సల్పడంవల్లనే ఆయన రాజకీయ వాయువులకు సయితం అనూయాభాజనమైన జనప్రియత్వాన్ని ఆయన సంపాదించుకోగలిగారు.

మహాత్ముని పిలుపుతో ప్రభావితుడై, సెంట్రల్ హిందూస్కూల్ విద్యార్థిగా వదిహేను సంవత్సరాల పిన్న వయసులోనే పరాయి పాలనను వ్యతిరేకిస్తూ విప్లవ పతాకను ఎగురవేసి తన విశిష్ట వ్యక్తిత్వంతో విద్యాలయంలోని విద్యార్థుల నందరిని తనవైపు ఆయన ఆకర్షించుకోగలిగారు. జాతీయ జీవనంలో ఈ విధంగా ప్రవేశించిన ఆయన జీవితం క్రమేణా మూడువుప్పులు, ఆటు పోటులు కొనసాగించి.

కాశీలోని ఒక సనాతన కుటుంబంలో జననమొందిన ప్రభావంతో పిన్ననాటి నుంచి నేటి 71 సంవత్సరాల వయసు వరకు శ్రీ కమలాపతి రాజకీయ జీవితంలో సదా నీతి, నియమాలను భక్తిశ్రద్ధలతో ఆచరించడమే తన్య, వాటిని అతిక్రమించే అవినీతికి పాల్పడలేదు. నిజానికి, భారత రాజకీయాలలో ఆయన విజయ రహస్యమిదే.

సంస్కృతీ సాహిత్యాల ఉపాసన శ్రీ కమలాపతికి వంశపారంపర్యంగా సంక్రమించడంతో బాల్యావస్థలోనే రాజకీయరంగప్రవేశంచేసినా, భారతీయ వాఙ్మయానికి దూరంగా వుండలేకపోయారు. రాజకీయాలతోపాటు సంస్కృతీ సాహిత్యాల ఉపాసన కూడా సమాంతరంగా సాగుతూనే వచ్చింది. నిజానికి, ఈ విధమైన సంస్కృతీ సాహిత్యాల ఉపాసనే శ్రీ కమలాపతిని రాజకీయరంగంలో ఎదుర్కొనే పలు నిందలనుంచి కాపాడింది.

సహజంగా రాజకీయరంగంలో శత్రువులు అధికంగాను, మిత్రులు అల్పంగాను వుంటారు. అందులోను పైకి కొందరు మిత్రులుగా నటిస్తూనే లోలోపల వంగోతులు త్రవ్వే శత్రువులుగా వ్యవహరిస్తారు. ఈ కారణంగానే రాజకీయ చదరంగంలో ఒకే వ్యక్తి ఒక్కొక్క సందర్భంలో మిత్రునిగా, మరొక సందర్భంలో శత్రువుగా ప్రత్యక్షమవుతాడు. కాని, గత అర్ధశతాబ్దిగా రాజకీయరంగంలో వ్యాపార నౌకా వ్యవస్థను పటిష్ఠంచేయడానికి ఆయన వివిధమార్గాలను చేపట్టారు. "షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, కెహరాన్‌లోని 'అర్య నేషనల్ షిప్పింగ్ లైన్, నౌకా సంస్థను కలిపి సంయుక్త నౌకాయాన సంస్థను రూపొందించిన గౌరవం ఆయనకు దక్కింది. దీనిలో దేశ విదేశాలలో భారత నౌకాయాన పరిధి విస్తరిస్తున్నది. అగ్నిపరీక్షలు రుజువులనిన ఓడరేవు కార్మికుల సమ్మె రెప్పపాటుకాలంలో తప్పిపోవడానికి ఆయనలోని అజాతశత్రు స్వభావమే కారణం.

రైల్వే మంత్రిగా....

ఈ ఏడాది ఫిబ్రవరి 11న ఆయనకు రైల్వే మంత్రి పదవీ బాధ్యతలు యిచ్చబడ్డాయి. అంతకు ముందే దేశమంతటా క్రిక్రస్థాయిలో రైల్వే సమ్మె జరగడంతో ప్రభుత్వం నిబ్బంది భయంకర పరిణామాలు ఎదుర్కొనవలసివచ్చింది. రైల్వేలు ఆర్థిక నీతి అధ్వాన్నమైనది. ఉద్యోగులు క్రిక్రస్థాయిలో దమన నీతికి గురయ్యారు. అనేకులు జీవనోపాధి కోల్పోయారు. శ్రీ కమలాపతి రైల్వే మంత్రి బాధ్యతలను స్వీకరించిన తరుణంలో యాజమాన్యం, సిబ్బంది మధ్య సంబంధాలు పూర్తిగా సన్నగిల్లింది. ఆయన రాకతో పరిస్థితి తారుమారయింది.

శ్రీ త్రిపాఠి అధికారులను పుద్దేశించి ప్రసంగిస్తూ, "మనం రైల్వేలనిలిపి చక్కదిద్దాలి. అందుకోసం అధికారులు, సిబ్బంది మధ్య సంబంధాలను మెరుగుపరచడం అతి ముఖ్యం" అన్నారు. మంత్రి ఆదేశంపైనే సమ్మె సందర్భంగా ఉద్యోగాలనుంచి దైదొలగించిన లక్షలాది సిబ్బందిని తిరిగి పనులలో చేర్చుకోవడం జరిగింది. సమ్మెకాలంలో గైడుహోదు మూసివేయబడింది. విధ్వంసక చర్యలకు పాల్పడిన సిబ్బంది మినహా మిగిలిన వారిపై అన్నిరకాల ఆంక్షలు రద్దుచేశారు. శ్రీ కమలాపతి మానవతావాది దృక్పథంతో యాజమాన్యం, సిబ్బంది మధ్య ఏర్పడనున్న అగాధం తొలగిపోయింది. సమ్మె కారణంగా, అకారణంగా దండనకు గురయిన సిబ్బందిలో గూడుకట్టిన ప్రతిక్రియా జ్వాలలను యాజమాన్యం సద్గురుత్వ ఉపద్రవం వైదొలగిపోయింది.

సిబ్బంది దృక్పథంలో చూచ్చు రీసుబీ వచ్చినే రైల్వేలు లోటును భర్తీచేయడానికి శ్రీ కమలాపతి పూనుకున్నారు. ఆయన కార్యధారాన్ని గ్రహిస్తూనే భారత రైల్వేలు గిట్టు ఫరిస్థితులను ఎదుర్కొంటున్నవైనాన్ని గ్రహించారు. వెనువెంటనే ఉన్నతాధికారులను, మండలాల జనరల్ మేనేజర్లను సమావేశపరచి సమస్యలకు పరిష్కారమార్గాలు సూచించవలసిందిగా కోరారు. రైల్వేలను వట్టి వీడిస్తున్న ఉద్యోగులు, కార్య దైదుర్భాన్ని శ్రీ కమలాపతి నిశితంగా విమర్శించడం వారినందరిని ఆశ్చర్యచకితులను చేసింది. వాటిని నివారించి రైల్వేలను సంస్కరించడానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేసే తన సహాయ సహకారాలను కొనుక వుండదని చెబుతున్నప్పుడు ఆయన హితవు చెప్పగా, వారిలో ఆత్మ విశ్వాసం ఇనుమడించింది.

భారత రైల్వేల ఆర్థిక నీతి దీగజారిపోవడానికి పాదుపుపోయిన దురాచారాలు, టిక్కెట్టు లేని ప్రయాణాలు, రైల్వేసొత్తు దొంగిలించడం, సర్వత్రా ప్రబలిన అరాజకత్వం ప్రధాన కారణాలు. వెనువెంటనే వీటిని అరికట్టవలసిందిగా ఆయన ఆదేశించారు. అహోరపదార్థాల సరఫరా, అక్రమ రిజర్వేషన్‌లపై వచ్చే ఫిర్యాదులను ముందుగా రూపుమాపవలసిందిగా ఆయన కోరారు. నియమిత వేళంపై రైళ్ళ రాకపోకలు లేకపోవడంతో ప్రజలు పొందే ఇబ్బందు లన్నింటికి అధికారులు బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. ప్రజల మన వినియోగదార్లు కావడంతో వారే ఒక విధంగా మన యజమానులు, అందుచేత, వారి పట్ల మరింత నమ్రత, సౌజన్యం ప్రదర్శించాలని ఆయన జనరల్ మేనేజర్లను ఉద్బోధించారు. రైలు ప్రయాణాలను ఆకర్షణీయంగాను, సుఖప్రదమైనవిగాను తీర్చిదిద్దాలని కోరారు. ప్రయాణీకుల, వస్తు రవాణా చార్జీలను పెంచడంతో రైల్వేలోటును భర్తీచేయవలసిన అవసరాన్ని ఆయన పస్కొటించారు. రైల్వేల ఖర్చులో పొదుపును పాటించాలని కూడా ఆయన పిలుపునిచ్చారు.

రైల్వే మంత్రి పదవి చేపట్టిన కొద్ది రోజులకే రైల్వే బడ్జెట్ ప్రవేశపెట్టవలసిన బాధ్యత ఆయనపై పడింది. శ్రీ కమలాపతి సామాన్య ప్రజలను దృష్టిలో పుంచుకొని లోటు బడ్జెట్ వున్నా ప్రయాణీకుల, వస్తు రవాణాల చార్జీలు పెంచలేదు. ఆయన తనను భారత పౌరునిగా, సమాజంలోని ఒక సామాన్య సభ్యునిగా భావించుకొంటారు.

రైల్వే బడ్జెట్‌పై జరిగిన చర్చలలో పార్లమెంటు రాజ్యసభలో, లోకసభలో ఆయన అనర్గళంగా మాట్లాడారు. రైల్వే మంత్రి పదవిని చేపట్టి పట్టుమని పదిరోజులైనా కానప్పటికీ, శ్రీ కమలాపతి ప్రతి పక్షాల ఘాటికి తట్టుకోలేకని భావించిన పలువురి అంచనాలను ఆయన తలక్రిందులు చేశారు. ఉభయ సభలలోని ప్రముఖులందరు ఆయన వాక్చాతుర్యానికి మంత్రముగ్ధులయ్యారు. రాజకీయాలకు అతీతంగా ప్రతిపక్ష సభ్యులు సయితం నిరాటంకంగా ఆయన ఉపన్యాసం వింటూ కరతాళ ధ్వనులు చేస్తూ పుండిపోయారు.

ఈ నాడు భారత రైల్వేలలో ఎన్నో సంస్కరణలుజరుగుతూ రైల్వేల స్వరూపాన్నే మార్చివేస్తున్నాయి. ముఖ్యమంత్రి మొదలు రైల్వేమంత్రి వరకు శ్రీ కమలాపతికి లభించిన విజయాలన్నిటా అజాతశత్రు స్వభావమే కనిపిస్తుంది.

సభలలో గంటలకొద్దీ అనర్గళంగా మాట్లాడే శ్రీ త్రిపాఠి వ్యక్తిగత జీవితంలో మితభాషి. తన విరోధులే తిరిగి తనను శరణు వేడినపుడు నిష్కల్మష హృదయంతో, నిండుమనసుతో చేరదీసే సంస్కారవంతుడు ఆయన

తక్షణ చికిత్సకై విజయవాడ ఆసుపత్రిలో స్పెషల్ వార్డు

మూడు లక్షల వ్యయంతో త్వరలో నిర్మాణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 2— విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మూడు లక్షల రూపాయల వ్యయంతో అన్ని సౌకర్యాలతో 'ఎమర్జెన్సీ వార్డు' త్వరలో ఏర్పడుతుంది. ప్రమాదాలు, ఎమర్జెన్సీ కేసుల ఒత్తిడి పెరిగిపోతున్న దృష్ట్యా ఇలాంటి ప్రత్యేకమైన వార్డు ఏర్పాటుకు చాలా కాలంగా చేస్తున్న విజ్ఞప్తుల ఫలితంగా, ఈ ప్రతిపాదనకు వైద్య సర్వీసుల డైరెక్టర్ సమ్మతించారు.

ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీ ఆర్. గోవిందరాజులు నేడు ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం చెబుతూ, ఈ వార్డులో వెంటనే చిన్న ఆపరేషన్‌లు చేయడానికి వసతి కూడా వుంటుందని చెప్పారు. ఇందుకు సంబంధించిన నిర్మాణ పథకం ప్రస్తుతం సిద్ధం చేస్తున్నారు.

పేద ప్రజలకు ఇళ్ళవద్దనే వైద్య సౌకర్యం

విజయవాడ పట్టణంలోని పేద ప్రజలు నివసించే కొన్ని ప్రాంతాలను ఎన్నికచేసి, వారి ఇళ్ళదగ్గరకు వెళ్ళి వైద్య పరీక్ష చేసి, విటమిన్లు, ఇతర ఔషధాలు యిచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆసుపత్రి చేపట్టింది. స్థానికుల సహకారంతో వచ్చే శనివారంనాడు లబ్బీపేట సమీపంలోని ఒక పేద ప్రజలు నివసించే ప్రాంతంలో ప్రారంభమవ్వే ఈ కార్యక్రమం వీలును బట్టి వినరించడం జరుగుతుందని సూపరింటెండెంట్ డాక్టర్ గోవిందరాజులు చెప్పారు.

ఈ కార్యక్రమం క్రింద ప్రతి ఇంటిలోను అస్వస్థులైనవారికి కార్డులు ఇస్తారు. ప్రతి వారం వెళ్ళి వారిని పరీక్షిస్తారు.

పట్టణంలోని కళాశాలల విద్యార్థులను కాలేజీకి వెళ్ళి నేత్ర పరీక్ష జరిపే కార్యక్రమాన్నిచేపట్టినట్టు,లయోలా కళాశాలలో ప్రస్తుతం ఈ కార్యక్రమాన్ని నంచార నేత్ర వైద్యశాల డాక్టర్ శివరామకృష్ణ అధ్యక్షత్యంలో నిర్వహిస్తున్నట్టు డాక్టర్ గోవిందరాజులు చెప్పారు. విద్యాసంస్థలు ముందుకువచ్చి సహకరిస్తే, వైద్య సహాయం చేయడానికి తాము సిద్ధంగా వున్నట్టు కూడా ఆయన చెప్పారు.

సంగ్రహ వార్తలు

నైజీరియా వార్తాపత్రిక సంస్థ స్వాధీనం

లాగోస్, సెప్టెంబర్ 2—నైజీరియా కొత్త సైనిక ప్రభుత్వం విస్తృత ప్రచారంగల జాతీయ స్వతంత్ర వార్తాపత్రిక, ప్రచురణ సంస్థను మొన్న స్వాధీనంచేసికొన్నది. నైజీరియా "డెయిలీటైమ్స్" పత్రికలో 60 శాతం షేరులను ప్రభుత్వం సేకరించింది.

నేపాల్ ప్రధాని శ్రీ రిజాల్ హెచ్చరిక

ఖట్మండూ, సెప్టెంబర్ 2—నేపాల్ ప్రధాని శ్రీ నాగేంద్రప్రసాద్ రిజాల్ పార్టీ రహిత ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి దాన్ని వ్యతిరేకిస్తున్న వారిపై అత్యవసర అధికారాలను ఉపయోగించడం తప్ప ఇతర చర్య దేనినైనా రీసికొనడానికి ప్రభుత్వం సందేహించబోదని హెచ్చరించారు.

ఢిల్లీలో జాంబియా నాయకుని చర్చలు

న్యూఢిల్లి, సెప్టెంబర్ 2—జాంబియా యునైటెడ్ నేషనల్ ఇండిపెండెన్స్ పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు శ్రీ ఎ. డి. జులూ నిన్న ఇక్కడ ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జెట్టిని కలుసుకొని ఉభయ దేశాలకు అనుకూలమైన ఆర్థిక, రాజకీయ అంశాల గురించి చర్చలు జరిపారు.

ఉభయ దేశాలమధ్య మైత్రిని పటిష్ఠం చేసుకొనాలన్న ఆకాంక్షను ఇద్దరు నాయకులు వ్యక్తం చేశారు.

అంతకుముందు తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో శ్రీ జులూమాట్లాడుతూ, తమదేశం కష్టాలలో వున్నప్పుడు ఆదుకొన్న కొన్ని మిత్ర దేశాలలో ఇండియా ఒకటని ప్రశంసించారు.

ప్రజా సంబంధాల శాఖను పటిష్ఠం చేయడానికి చర్యలు

—మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రకటన

('ఆంధ్రజ్యోతి' ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 2—బ్లాక్ అసిస్టెంట్ (ప్రజాసంబంధాల అధికార్ల అధికార ప్రాంతాన్ని 'బ్లాకుల స్థాయినుంచి, తాలూకాల స్థాయికి మార్చి, తమ కార్యకలాపాలను విస్తృతంగా జరిగించడానికి వీలుగా వారికి ఇలోకికంగా నిధులను అందచేయాలనే సంకల్పంకలదని రాష్ట్ర సమాచార, ప్రజా సంబంధాలు, జూరి జడ్ రాజు సంప్రదింపుల కమిటీ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ ఆర్థిక, సమాచార శాఖల మంత్రి, ఆ కమిటి ఛైర్మన్ శ్రీ పి. రంగారెడ్డి ఇక్కడ చెప్పారు.

జిల్లా ప్రధాన కేంద్రాలలో ఇప్పుడు పనిచేస్తున్న రేడియో సూపర్‌వైజర్ కమ్యూనిటీ రేడియో సెట్లను వెంటనే అవసరమయిన మరమ్మతులు చేయడానికి వీలుగా వారిని ఇప్పుడు 108 తాలూకా ప్రధాన కేంద్రాలలో నియమించడమయిందని కూడా మంత్రి చెప్పారు.

సమాచార, ప్రజా సంబంధాలు, "ఆంధ్రప్రదేశ్" పత్రిక ప్రచురణలను చక్కదిద్దడం, కమ్యూనిటీ రేడియో సెట్ల నిర్వహణ, టెలివిజన్ సెట్లను నెలలోపల్పం టూరిజం ప్రచారానికి నిధులు, రాష్ట్రంలోని యాత్రా కేంద్రాల ప్రచారం పండేవి ఈ సమావేశంలో చర్చించిన అంశాలలో వున్నాయి. చర్చల సందర్భంలో యీ అంశాలను గురించి సభ్యులు చెప్పు నిర్మాణాత్మక సూచనలు చేశారు.

రాష్ట్రంలో 18.775 కమ్యూనిటీ రేడియో సెట్లు పని చేస్తున్నాయని, మొత్తం 15 946 పంచాయతీలలో 14.465 పంచాయతీలలో కనీసం తలా ఒక్కొక్క కమ్యూనిటి రేడియో సమకూర్చడం జరిగిందని. మిగతా 1.481 పంచాయతీలకు వీటిని సమకూర్చే యత్నం జరుగుతున్నదని మంత్రి వివరించారు.

హైదరాబాద్, మెదక్, మహబూబ్ నగర్, కర్నూలు జిల్లాలలో టెలివిజన్ సెట్లను అమర్చవలసిన గ్రామాలను ఎన్నిక చేయడంలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అధికారులకు అవసరం అయిన సహకారం యీ శాఖ అందచేస్తుందని మంత్రి శ్రీ రంగారెడ్డి పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య పద్ధతి ప్రాముఖ్యం పెరుగుతున్న దృష్ట్యా, సమాచారం, ప్రజా సంబంధాల శాఖ బడ్జెట్ మొత్తాన్ని పెంచవలసిందిగా సభ్యులు సూచించారు. ఈ డైరెక్టరేట్ లాయిడ్ ఫీల్డ్ ఆఫీసర్లకు రిఫ్రెషర్ కోర్సులను ఏర్పాటు చేయవలసినదిగా కూడా వారు సూచించారు.

ఈ కమిటి వైస్ ఛైయిర్మన్ కూడా అయిన టూరిజం శాఖ మంత్రి డాక్టరు నిహెచ్. దేవాసందరావు, ఆయాప్రాంతాలలో టూరిజం అభివృద్ధికి మూడు ప్రాంతీయ సంఘాలు ఆర్థిక సహాయం అందచేయ వలసిన అవసరాన్ని ఉద్ఘాటించారు. టూరిజం శాఖ ఇప్పటికంటే ప్రమోజనకరంగానుచేయడానికి రాబోవు ఇంకా ఎక్కువమంది ఉద్యోగులు ఇలోకిక నిధులు అవసరం అనికూడా ఆయన ఉద్ఘాటించారు.

సమాచార, ప్రజాసంబంధాల శాఖ డైరెక్టరు శ్రీమతి రాజ్యంనిర్వాతప్రసంగంలో తమశాఖను దిద్ది తీర్చడానికి తీసుకున్న చర్యలను వివరించారు.

రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి సంకల్పించిన వివిధ పథకాలను టూరిజంశాఖ డైరెక్టరు శ్రీ మహారాజ్‌కరన్ వివరించారు.

గ్రామాలలో పేదలకు పరపతి సౌకర్యాల కల్పన ప్రాధాన్యం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2— ఋణ రాల నిమిత్తం స్వల్పకాలిక ఋణ సహాయం ధారవిడ్డన అందచేయడానికి సహకార పరపతి సంఘాలు సిద్ధంకావాలని ఆయన కోరారు.

పంపిణీ వ్యవస్థను కట్టుదిట్టంచేసే దారియు కార్యక్రమంలో సహకార సంఘాలు ప్రముఖపాత్ర వహించవలసి వున్నదని ఆయన అన్నారు.

సహకార సంఘాలపాత్ర కేవలం కంట్రోలు వస్తువుల పంపిణీతో చాకదుకాదాలు. రేషన్ షాపుల నిర్వహణతో పరిమితం కాదని, చిల్లర వ్యాపారరంగంలో సహకార సంఘాలు శాశ్వతంగా ప్రముఖ స్థానంలో ఉండాలని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

విద్యార్థులకు రోజువారీ విరంగా సహకార సంస్థల కార్యకలాపాలను రూపొందించుకోవాలని ఆయన సూచించారు.

గుంటూరు ఆసుపత్రి సమీపాన మైక్‌లు, హారన్‌లు, ఇతర శబ్దాలు

గుంటూరులోని ప్రభుత్వం జనరల్ హాస్పిటల్ రైలు స్టేషనుకు దగ్గరగా వున్నది. దానివల్ల హాస్పిటల్‌కు ఉండవలసిన ప్రశాంతవాతావరణానికి కొంత భంగం కలుగుతున్నది.

హాస్పిటల్‌కు మూడు ప్రక్కలా ఆనుకొని ఉన్న రోడ్డుద్వారా వెళ్ళే సిటీ బస్సులు, లారీలు హారన్ కొట్టుకుంటూ వెడుతుంటాయి. వీటికి తోడుగా హాస్పిటల్ దగ్గరగా లాటరీ టిక్కెట్లు అమ్మకందారు, సబ్బుల కంపెనీవాళ్ళు, సినిమా ప్రకటనదార్లు మైకులో ఎక్కువ శబ్దంతో ఎర్పర్టయిజ్ చేస్తుంటారు. దీనికితోడు రైల్వేస్టేషన్ వ్యాగన్ గూడ్స్‌షెడ్‌కూడా అక్కడే కావడంవలన రోజు అనేకలారీలు అక్కడికి రావడం, వారు 'హారన్'లతో ఇంకా అధిక శబ్దం చేయడం జరుగుతున్నది.

హాస్పిటల్ సమీపిస్తున్న రెండు దార్లవెంట "నో హారన్" బోర్డులు వున్నా వాటిని ఎవరూ పాటించరు. ఎవరి గొడవ వీరిదే.

హాస్పిటల్ వాతావరణం ప్రశాంతంగా నిశ్శబ్దంగా ఉండడం రోగులకు ఎంతో ముఖ్యం. మెడికల్ కాలేజీవున్నప్రభుత్వం ఆసుపత్రివద్ద ఆ ప్రశాంతత మరీ ముఖ్యం "లీప్ క్లినిక్స్" తీసుకుంటూవుంటే విద్యార్థులకు వాటికన్నా కూడా అధిక సౌండ్‌లో మైక్ ప్రకటనలు విద్యార్థుల అభ్యాసానికి ఆటంకం కలిగించడం కూడా సామాన్యంగా జరుగుతున్న విషయం.

కలకత్తా పట్టణంలో కూడా రాజకీయ ఉద్రేగింపులో సయితం హాస్పిటల్ ముందు, సమీపాన నినాదాలను విలిపివేసి నిశ్శబ్దాన్ని పాటించడం అనవాయితీ.

ప్రభుత్వంవారు,ముఖ్యంగా గుంటూరు జిల్లాకలెక్టరు ఈవిషయంలో తగుచర్యను వెంటనే తీసికొని, హాస్పిటల్ సమీపాన నిశ్శబ్దం అమలుజరిగేట్టు చూడవలెనని కోరుతున్నాను.

ఎ. రామయ్య,
అయిదవ సంవత్సరం విద్యార్థి,
మెడికల్ కాలేజి, గుంటూరు.

జనవాక్యం

హరిజనులచే పుంతలు, శ్మశానాల ఆక్రమణ

ఇటీవల చాల గ్రామాలలో హరిజనులు బంజరు భూములను బదులు పుంతలను, శ్మశానాలను అక్రమించడం ప్రారంభించారు. గ్రామీణులు అధికారులకు విజ్ఞప్తులను పెట్టడం, వారు చూసీచూడనట్టు వ్యవహరించడం జరుగుతున్నది.

రైతులు కుప్పలను నూర్చి, వండించిన ధాన్యాదులను ఈ పుంతలద్వారానే బళ్ళమీద ఇళ్ళకుతీసుకోవలసి వున్నది. పశువులు నడవడానికి కూడా ఈ పుంతలు అవశ్యకం. అందుచేతనే వీరిని ఇది వరలో ఎవరికి దాఖలు చేయలేదు.

శ్మశానాల సంగతి చెప్పనవసరం లేదు. వాటిని దుట్టుకోవడానికి ఎవరికి అధికారంలేదు.

ఇప్పటికీ ప్రభుత్వం హరిజనులపై అనేక సదుపాయాలను చేసున్నది. దానికి ఇతర వర్గాల సహకారం కూడా వున్నది. ఇప్పుడు హరిజనుల చట్టవిరుద్ధమైన పనులను వారు ప్రజా సానుభూతిని కోల్పోతారు.

హరిజనులు చట్టబద్ధంగా వ్యవహరించి, ప్రభుత్వంవారు చేస్తున్న సదుపాయాలను సద్వినియోగపరచుకోవలసినదిగా కోరుతున్నాను.

అనుపిండి శ్రీరామచంద్రమూర్తి,
అధ్యక్షుడు, గ్రామ కాంగ్రెసు,
కడియపులంక, తూర్పుగోదావరి

మైకుల గోల

మా పట్టణంలో మైక్ అనౌన్స్‌మెంట్లువల్ల ప్రజలకు చాలా అసౌకర్యంగా, ఇబ్బందికరంగా వుంటున్నది. ప్రభుత్వాధికారులు మైక్ ప్రకటనలను కంట్రోల్ చేయవలసినదిగా కోరుతున్నాను.

గారి వెంకట కృష్ణమూర్తి,
భీమవరం, పశ్చిమ గోదావరి.

నార్వేలోని వ్యక్తి

శ్రీలంక మార్క్సిస్టు నాయకుడు

డాక్టర్ పెరేరా

ఇటీవల శ్రీలంక మంత్రివర్గంలో సంక్షోభానికి కారకుడైన ఆర్థిక మంత్రి డాక్టర్ ఎన్. ఎమ్. పెరేరా సాధారణ వ్యక్తి కాదు. ఆయన ఆసియాలోని మార్క్సిస్టు నాయకులలో చెప్పుకోదగినవాడు.

శ్రీలంకలోని తేయాకు తోటల జాతీయకరణ జరగాలన్న సమస్యపైన, అది జరిగిన తరువాత వాటి నిర్వహణ తమ పార్టీ అయిన లంక సమసమాజపార్టీ పంథాలోనే వుండాలన్న సమస్యపైన మంత్రివర్గంలో సంక్షోభానికి కారకుడైన డాక్టర్ పెరేరా రాటుతేలిన మార్క్సిస్టు.

ఒక సంపన్న కుటుంబంలో జన్మించిన పెరేరా ప్రపంచంలోని పెక్కుమంది ఆర్థిక శాస్త్రవేత్తలు, రాజకీయవేత్తలు విద్యాభ్యాసం చేసిన లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో చదివారు. ఆ స్కూలులో ఆర్థిక శాస్త్రాచార్యుడుగా పనిచేసిన ప్రొఫెసర్ హెరాల్డ్ జె. లాస్కీ ప్రభావం, బ్రిటిష్ లేబర్ పార్టీ ప్రభావం డాక్టర్ పెరేరాపై పడ్డాయి.

1931 లో శ్రీలంకకు తిరిగిరాగానే ఆయన మార్క్సిస్టుగా రాజకీయ రంగంలో ప్రవేశించారు.

రష్యన్ మార్క్సిస్టు సిద్ధాంతవాదుడైన ట్రాట్స్కీ అనుగుడాదలంలో విలీన్ గుణవర్ధనేతో కలిసి శ్రీ పెరేరా లంక సమసమాజ పార్టీని స్థాపించారు. ఆ రోజులలోనే ఆయన సింహళ న్యాయవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేశారు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామానికి ముందు శ్రీ పెరేరాను అప్పటి సింహళ ప్రభుత్వం అరెస్టు చేసింది. అయితే, ఆయన తెలివితక్కువతనంతో తప్పించుకుపోయి, ఇండియా వచ్చి, అప్పుడు మన దేశంలో సాగుతున్న ఆగస్టు విప్లవంలో పాల్గొని, అజ్ఞాతవాస కార్యకలాపాలను నిర్వర్తించారు.

1947లో ఆయన శ్రీలంకపార్లమెంటుకు ఎన్నికయి, ప్రతిపక్ష నాయకుడుగా వున్నారు. 1960లో జరిగిన శ్రీలంక పార్లమెంటు ఎన్నికలలో ఆయన ఇప్పటి ప్రధాని సిరిమావో పార్టీ అయిన శ్రీలంకప్రజాపక్ష పార్టీలో కలిస

ఎన్నికల వివాదాలపై కోర్టుల అధికారాలు

పార్లమెంటు దత్తంచేసిన మేరకే పరిమితమని

శ్రీమతి గాంధీ కేసులో శ్రీ నిరేన్ డే వాదన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1— ప్రజాభిప్రాయాన్ని నిర్ధారించడానికి సాధనమైన ఎన్నికలు శాసనసభల అధికార పరిధిలోనివని, అందువల్ల ఎన్నికల వివాదాల పరిశీలన, పరిష్కారాలకై ఏ మేరకు కోర్టులకు అధికారాలు దత్తం చేయబడతాయో ఆ మేరకు మాత్రమే వాటి విషయంలో కోర్టులకు అధికారాలుంటాయని ప్రధాని ఎన్నికల అప్పీలును విచారిస్తున్న సుప్రీం కోర్టు ఎదుట అటార్నీ జనరల్ నిరేన్ డే నేడు స్పష్టం చేశారు.

ఎన్నికల వివాదాలపై నిర్ణయాలు చేయడానికి శాసనసభల దన్న అధికారాలు, వాటిచే ఈ పరిష్కారాధికారాలు దత్తం చేయబడిన కోర్టులకు ఉన్నవాటి కంటె హెచ్చుగాఉంటాయని, అందువల్ల కోర్టులు ఈ వివాదాలు లేక సమస్యల రాజకీయ స్వభావాన్ని కూడా పరిగణింపవలసి ఉంటుందని ఆయన అన్నారు.

వర్షాకాల సమావేశంలో పార్లమెంటు ఆమోదించిన రాజ్యాంగ సవరణలో 329-ఎ ఆర్టికల్‌లోని 4వ క్లాజు చెల్లుతుందా, చెల్లదా అన్న విషయం కోర్టు నిర్ణయించవలసిన అంశమని శ్రీ డే అన్నారు. దీనిపై చేయగల నిర్ణయం సృష్టించే ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ అంశంపై నిర్ణయం జరుపడం జరగాలని కూడా శ్రీ డే పేర్కొన్నారు.

రాజ్యాంగంలోని 329-ఎ ఆర్టికల్‌లోని 4వ క్లాజు స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు జరిగే అవకాశాలను పరిహరిస్తున్నదన్న శ్రీ శాంతిభూషణ్ (శ్రీ రాజనారాయణ్ న్యాయవాది) చేసిన వాదనను శ్రీ డే ఖండించి, ఇటువంటి వాదనలు అసలు అంతాన్ని మరుగుపరుస్తున్నాయని అన్నారు.

ఎన్నికల వివాదాల విషయంలో న్యాయస్థానాల పర్యవేక్షణఅన్నది రాజ్యాంగంలోని మౌలికమైన, ప్రధానమైన అంశమన్న శ్రీ శాంతిభూషణ్ వాదాన్ని కూడా ఆయన ఖండించారు.

ఈ సమయంలో జస్టిస్ అన్నా జోక్యం కలిగించుకొని, పార్లమెంటు ఇటీవల ఆమోదించిన సవరణ పరిధిలోగా ఏదైనా ఎన్నిక చెల్లదని కోర్టు నిర్ణయించిన సందర్భాలలో కూడా ఆ ఎన్నికను సవాలుచేసే అధికారం పాడులను లేకుండా పోతున్నదని, రాజ్యాంగంలో పొందుపరచబడిన న్యాయపరిపాలన సూత్రానికి ఇది వ్యతిరేకమని శ్రీ శాంతిభూషణ్ పేర్కొన్నారని శ్రీ డే దృష్టికి తెచ్చారు.

న్యాయస్థానాల పర్యవేక్షణకు అవకాశం లేనిపక్షంలో స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు జరగడానికి అవకాశం లేదని ప్రతిపక్ష న్యాయవాది పేర్కొన్నారని శ్రీ డే సూచించి, ఇది సరియైన భావనదేనా అని సవాలు చేశారు. అధికారాల విభజన సూత్రం క్రింద ప్రజాస్వామ్యంలో ఎన్నికలను న్యాయస్థానాలు కంట్రోలు చేయాలా అని ప్రశ్నించారు.

ఈ విషయంలో బ్రిటన్, అమెరికా వంటి దేశాలలో పాటిస్తున్న సూత్రాలను శ్రీ డే ఉటంకించి ఎన్నికల స్వచ్ఛతను కాపాడినట్లైతే న్యాయస్థానాల పర్యవేక్షణకు అవి లోబడి ఉండాలన్న భావన అక్కడ లేదని అన్నారు. బ్రిటన్‌లో ఎప్పటికైనా ఏ ఎన్నికలైనా సవాలు చేస్తూ కోర్టుకు వెళ్ళవచ్చునని. అయితే ఏ ఎన్నికయినా చెల్లుతుందని తీర్మానించే అధికారం కామన్సు సభకు వున్నదని శ్రీ డే వివరించారు. ఇతర దేశాలలో అమలులో వున్న సంప్రదాయాలను కూడా ఆయన వివరించి ఎన్నికల వివాదాలపై జరిగే నిర్ణయాలు రాజ్యాంగంమౌలికాంశాలకు భంగం కల్గించనవి, అసలు అధోరణే వాటికి వుండదని ఈ సంప్రదాయాలు దృఢపు చేస్తున్నవని అన్నారు.

నెల్లూరు జిల్లాలోని కేదాల హరిజనవాడలో శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ఆధ్వర్యాన నిర్వహించిన యువజన శిబిరంవారు మట్టిరోడ్డును చేసినప్పటి దృశ్యం

అంటువ్యాధుల భయం కారణంగా పాట్నానుంచి వేలాది ప్రజల వలస

పాట్నా, సెప్టెంబరు 1— పాట్నా నగరంలో పౌరజీవితం మామూలు పరిస్థితికి వస్తున్నా వరదనీరు నిండిన అనేక ప్రాంతాలు ఇంకా దుర్గంధపూరితంగా ఉన్నాయి. రవాణా సౌకర్యాలు తిరిగి నెలకొనడం, అంటువ్యాధుల ప్రమాదం పొంచి ప్రజలలో సంతలు వ్యాపించిన పరిణామం వేలాది మంది నగరాన్ని విడిచి వెళ్ళిపోతున్నారు. వీరిలో స్త్రీలు, పిల్లలు అధికంగా వున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకుల వంటి సంస్థలను తిరిగి తెరవడం జరిగినా హాజరవుతున్నవారి సంఖ్య మాత్రం పల్చగానే వున్నది.

ఆరోగ్య శాఖ అధికారి ఒకరు నేడు ప్రసంగిస్తూ వరదకు గురైన ప్రాంతాలలో 3300 మందికి జీర్ణకోశవ్యాధులు వచ్చాయని. అయితే అంటువ్యాధులు సంభవించాయనడం నిజంకాదని అన్నారు.

వరద బాధితులకు వైద్యసౌకర్యాలను అందించడానికి 362మంది డాక్టర్లు, ఇతర సిబ్బంది అహోరాత్రులు పనిచేస్తున్నారు.

పశ్చిమ పాట్నాలో ఇంకా వరదనీరు వున్న ప్రాంతాలలో పడవలపై చౌకధరల దుకాణాల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

నగరంలో టెలిఫోను సౌకర్యాల పునరుద్ధరణ జరుగకపోయినా ఇతర ప్రాంతాలతో టెలిగ్రాఫ్ సంబంధాలు మాత్రం పునరుద్ధరింపబడ్డాయి.

ప్రజలకు ఆహార పదార్థాలు నేరుగా, పశువులకు గడ్డి వంటి వాటి సరఫరాను కూడా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

50 మంది పైగా మృతి

పాట్నా, సెప్టెంబర్ 1— గంగానదీ ఉప్పొంగుతున్న ఫతా - కోయల్‌వార్ ప్రాంతంలో ఇటీవల వరదల వలితంగా 50 మందికిపైగా మరణించారని. సహాయక కార్యక్రమాల విషయంలో పాట్నా నగరంపై శ్రద్ధ చూపడమే జరుగుతున్నదే కాని. ఇతర ప్రాంతాలపట్ల శ్రద్ధ కనిపించడంలేదని బీహార్ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ సీతారామకేసరి నేడు విలేకరులతో అన్నారు. కాంగ్రెసు, పరిశోధన సంస్థలు సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నా అవి అవసరానికి తగినస్థాయిలో లేవని ఆయన అన్నారు.

మురికినీరు, పశువుల కళేబరాలతో పట్టణం కంపు కొడుతున్నది.

పశువుల బ్యాధులు ఎక్కువ కావడంతో అనేక పశువులు చనిపోయినట్లు బీహార్ పశు సంరక్షణ సంఘం కార్యదర్శి, శాసనసభ్యుడు శ్రీ రామ్‌లక్ష్మణ్ యాదవ్ తెలియజేశారు.

సినాయ్ ఒప్పందంపై ఎట్టకేలకు సంతకాలు

ఫోర్డ్, వాల్డీమ్ ప్రభృతుల హర్షం:

ఇరాక్ ప్రెసిడెంట్ హుస్సేన్ వ్యతిరేకత

అలెగ్జాండ్రియా, సెప్టెంబర్ 2— తమ ఉభయ దేశాల మధ్యగల విభేదాలను "శాంతియుత పద్ధతులద్వారా" పరిష్కరించుకోవాలనే కృతనిశ్చయాన్ని ప్రకటించే ఒప్పందంపై ఇజ్రాయెల్, ఈజిప్టులు ఎట్టకేలకు నిన్న రాత్రి సంతకాలుచేశాయి.

పశ్చిమాసియా చరిత్రలో ఒక మలుపుకు ఈ ఒప్పందం చిహ్నంగా ఈజిప్ట్ అధ్యక్షుడు అన్వర్ సాదత్ ప్రకటించారు. ఈ ఒప్పందాన్ని సానుకూలపరచడానికై గత 12 రోజులుగా నిర్విరామ సంచార దౌత్యంలో "అక్కడ, ఇక్కడ కూడా నానా హైరానాఎత్తట్టు" అమెరికా విదేశాంగ మంత్రి కిసింజర్ పేర్కొన్నారు.

ఈ ఒప్పందం అమలుజరగడంతో సినాయ్ ప్రాంతంలో 18 నుంచి 48 కిలోమీటర్ల దూరానికి ఇజ్రాయెల్ బలాలు వెనుకంజ వేస్తాయి. సూయజ్ కాలువపై ఇజ్రాయెల్ నౌకల రాకపోకలకు అనుమతించడంతో సహా ఈజిప్టు సామర్థ్యాన్ని వ్యక్తంచేసే చర్యలు గైకొంటుంది.

ఈ ఒప్పందం కుదుర్చుకునే విషయంలో తనను వ్యతిరేకించిన అరబ్ తీవ్రవాదులను ప్రస్తావిస్తూ. "కొందరు నిరసన తెలిపారు. నేను చెప్పిందే సత్యమని నేడు రుజువైనది" అని సాదత్ తెలిపారు.

"న్యాయమైన, శాశ్వతమైన పరిష్కారం కుదిరేవరకు యుద్ధాలను కొనసాగించడానికి అమెరికా సంసిద్ధంగా వున్నదని" కిసింజర్ ప్రకటించారు.

అంతకుముందు జెరూసలెమ్‌లో ఈ ఒప్పందంపై సంతకంచేసిన తదుపరి ఒక ప్రకటన చేస్తూ, శాంతి సాధన కృషిలో పురోగమించడానికై ఈ ఒప్పందంవల్ల కొన్ని ప్రమాదాలకు అస్కారమున్నా అంగీకరించడం జరిగిందని ఇజ్రాయెల్ ప్రధాని రాబిన్ పేర్కొన్నారు.

పాలస్తీనా ప్రజలతో సంప్రతింపులు ప్రారంభింపవలసిందిగా అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్‌ను టెలిఫోన్ సంభాషణలో అభ్యర్థించినట్లు సాదత్ పేర్కొన్నారు.

ఫోర్డ్ అభినందనలు

ఈ ఒప్పందాన్ని రుదుర్చుకొన్నందుకై ఈజిప్ట్ అధ్యక్షుడు సాదత్‌ను, ఇజ్రాయెల్ ప్రధాని రాబిన్‌ను అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ అభినందించారు.

వాల్డీమ్ హర్షం

సినాయ్ ఒప్పందం కుదిరినందుకు తమ హర్షం ప్రకటిస్తూ పశ్చిమాసియా వివాదం శాశ్వత పరిష్కారసాధనకై చర్చలు కొనసాగించవలసిందిగా ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి వాల్డీమ్ విజ్ఞప్తిచేశారు.

ఇరాక్ వ్యతిరేకత

పాలస్తీనా ప్రజల సమస్యలను ప్రస్తావించనందువల్ల సినాయ్ సమస్యపై ఇజ్రాయెల్, ఈజిప్ట్ నూతన ఒప్పందాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఇరాక్ అధ్యక్షుడు సద్దామ్‌హుస్సేన్ ప్రకటించారు.

తమ ప్రభుత్వాలు కుదుర్చుకొన్న ఒప్పందాలను అరబ్ దేశాల ప్రజలు నిరాకరించవచ్చునని సాదత్‌కు ఆయన హెచ్చరిక చేశారు.

ఈ ఒప్పందంవల్ల సినాయ్ ప్రాంతంలో దాడి ప్రమాదంనుంచి ముందుగా హెచ్చరిక చేసే యంత్రాగం నిర్వహణకై అమెరికా పంపించే నిపుణులు నిరవధికంగా అక్కడ వుంటారు. వారి ప్రాణాలకు ముప్పు ఏర్పడే సమయంలో వారిని అమెరికా ఉపసంహరించుకోవచ్చు.

"చరిత్రాత్మక ఒప్పందం"

ఈ ఒప్పందం ఈ దశాబ్దమంతటిలోకి, బహుశా శతాబ్దమంతటిలోకి "అత్యంత చరిత్రాత్మకమైన ఒడంబడిక" అని అమెరికా అధ్యక్షుడు విన్న రాత్రి కిసింజర్‌లో టెలిఫోన్‌లో మాట్లాడుతూ అభివర్ణించారు.

ఈ ఒప్పందం ఫలితంగా ఈజిప్టుకు ఇజ్రాయెల్ ఆక్రమణలోని పెట్రోలియం బావులన్ని తిరిగి లభిస్తాయని ఈజిప్టు విదేశాంగ మంత్రి తెలిపారు.

అంతర్జాతీయ ప్రయివేట్ పెట్టుబడుల విస్తరణ ద్వారా ప్రపంచ ఆర్థిక సంక్షోభ పరిష్కారం

జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో అమెరికా సూచన

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 2— ప్రపంచ ఆర్థిక వ్యవస్థను సంస్కరించి, దీర్ఘకాలిక, వర్తమాన దేశాలకు మరింతగా తోడ్పడడానికి నిన్న అమెరికా సమితి జనరల్ అసెంబ్లీలో సమగ్రమైన ప్రతిపాదనలు చేసింది. అయితే, అవి వర్తమాన దేశాల ప్రతినిధులలో పెక్కుమందికి ఉత్సాహాన్ని కలిగించలేకపోయాయి.

అమెరికా ప్రతిపాదనలు పైకుచారంగా లక్ష్య పరిజ్ఞానమైనవున్నప్పటికీ, ప్రయివేట్ పెట్టుబడులకు, హక్కులతో సమానంగా బాధ్యతలను స్వీకరించే బహుళజాతి పారిశ్రామిక సంస్థల కార్యకలాపాలను అధికతరంచేయడానికి అనువైన వాతావరణాన్ని కల్పించే నిమిత్తం వర్తమాన దేశాలలో పెట్టుబడులను ప్రోత్సహించడానికి తీసికొనవలసిన చర్యలను అవి హెచ్చు ప్రాధాన్య మిచ్చాయి.

అమెరికన్ ప్రతినిధి ఈ సారి జనరల్ అసెంబ్లీలో లోగడవలె కాకుండా సాదరస్వర ధోరణిలో ప్రసంగం చేయడం గమనార్హమైన విషయం. చర్చలను, రాయబారాలను కొంతకాలం ఉపయోగించి ఇరువైపులవారి ప్రయోజనాలను పరిరక్షించడానికి అమెరికా ప్రయత్నించింది. అమెరికా వైఖరిలో తేడాలేదో కాదో పరిశీలించవలసి వున్నదని అభిప్రాయాన్ని దౌత్య పరిశీలకులు వ్యక్తం చేశారు.

అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్ తరపున సమితిలో ఆ దేశపు శాశ్వత ప్రతినిధి శ్రీ పాట్రిక్ మొనిహాన్ జనరల్ అసెంబ్లీలో ప్రసంగాన్ని చదివి వినిపించారు.

అమెరికా ప్రతిపాదనలు ప్రస్తుత ఆర్థిక సంక్షోభానికి లోనై తీవ్ర దుస్థితిలో పతితమైన దేశాలకు తోడ్పడడానికి సత్వరచర్యలు తీసికొనడం జరుగగలదనే ఆశలను రేకెత్తించలేకపోయాయి. అంతే కాకుండా, ప్రస్తుత సంక్షోభానికి దారితీసి పెట్రోల్ ఎగుమతి చేసే దేశాలదే అని నిందించడం పెక్కు వర్గాలకు అసంతృప్తి కలిగించింది.

అమెరికా ప్రతిపాదనలలోని లోటుపాట్లను తెలుసుకొనడానికి ఆ దేశ ప్రతినిధి 95 నిమిషాల సేపు చేసిన ప్రసంగాన్ని పరిశీలించవలసి వున్నదని ఆసీన రాజ్య ప్రతినిధి ఒకరు అన్నారు.

పెరూలియన్ ప్రతినిధి ఈ వారాంతాన జనరల్ అసెంబ్లీలో ప్రసంగించనున్నారు. లిమా ప్రతిపాదనలను ప్రతిపాదించగలరని భావిస్తున్నారు.

ఆస్ట్రేలియా ప్రతినిధి తొలిదిశలలో ఆర్థిక సమస్యలను ప్రసంగం పరిశీలించగల సమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిన్నప్రారంభమైంది.

జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడుగా పదవీ విరమణ చేస్తున్న ఆస్ట్రేలియన్ విదేశాల మంత్రి శ్రీ అమ్రల్ అజీత్ బోజెస్కీ ప్రారంభ సమావేశం చేసిన తర్వాత వివిధాంశాలను పరిశీలించడానికి వేర్వేరు ఉపసంఘాలను అసెంబ్లీ నియమించింది.

నిన్నటి రోజులపాటు జరగనున్న 138 దేశాల సమావేశానికి ఆస్ట్రేలియన్ మంత్రి శ్రీ అమ్రల్ అజీత్ బోజెస్కీ అధ్యక్షుడుగా ఎన్నికైనారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించాలని ఆయన సూచించారు.

ప్రస్తుత పరిస్థితిలో ప్రపంచానికి కొత్త మార్గాలు కలవని, పేద దేశాలకు పరిశీలన్యాయాన్ని, సహాయాన్ని చేకూర్చగలిగే విధంగా సహకరించుకొనడానికి అనువైన పరిస్థితులను సమష్టిగా సృష్టించడం మొదటిదని, ధనిక దేశాలు తమ ప్రత్యేక సౌకర్యాలను పరిరక్షించుకొనడానికి స్వార్థంతో వ్యవహరించడం వల్ల నిర్ధనిక దేశాల నుంచి తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొనడం రెండవదని శ్రీ బోజెస్కీ పేర్కొన్నారు.

ఎగుమతి ఆదాయాలలో స్థిరత్వాన్ని సాధించడానికి అంతర్జాతీయ ద్రవ్యనిధిలో ప్రస్తుతం అమలులో వున్న సర్దుబాటు పథకం ఆర్థిక సౌకర్యం పెద్దతికి బదులు కొత్త అభివృద్ధి భద్రతా పథకాన్ని కల్పించాలని అమెరికా తన ప్రతిపాదనలలో సూచించింది.

కల్పించే నిమిత్తం ప్రభుత్వ ఆర్థిక సహాయ సంస్థలు అధనంగా మరి 50 కోట్ల రూపాయలు ఇటీవల మంజూరు చేసినట్లు ఆయన చెప్పడంతో.

పరిశ్రమలకు హెచ్చరిక

పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అనుమతించిన కూడా స్థాపన విషయంలో పురోగతి సాధించని వారికి ఇచ్చిన అనుమతిని ఉపసంహరించగలమని ఆయన తెలియజేశారు.

అనుమతి పత్రాలు జారీ చేసిన అనంతరం నెలల తరువాత, ఏ మేరకు తర్యలు గైకొన్నది తెలపవలసిందిగా అదేశించడం జరుగుతుందని. అట నెలల లోగా ఎలాంటి పురోగమనం కనిపించకపోతే స్థాపనకు ఇచ్చిన అనుమతిని రద్దు చేయగలమని ఆయన వివరించారు.

రాష్ట్ర కంపెనీలు సోదర సంస్థల ద్వారా అమ్మకాల విషయంలో అనుసరిస్తున్న "సోల్ ఏజెన్సీ" విధానాన్ని రద్దుచేయడం తమ అభిమతమని. ఉత్పత్తి ధరకు, వినియోగదారుల ధరకు మధ్య వ్యత్యాసాన్ని తగ్గించడానికిగాను సోల్ ఏజెన్సీ పద్ధతికి బదులుగా టోకు స్థాయిలో పంపిణీ ఏర్పాట్లు చేయగలమని కూడా శ్రీ పాయ్ ప్రకటించారు.

సోల్ సెల్లింగ్ ఏజన్సీల పద్ధతి తొలగింపు సమస్య

ప్రభుత్వం యోచిస్తున్నట్లు శ్రీ పాయ్ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1— ప్రస్తుతం వున్న సోల్ సెల్లింగ్ ఏజన్సీల పద్ధతిని రద్దుచేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నేడు తన మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ సంప్రతింపుల సంఘం సమావేశంలో సూచనగా తెలిపారు.

ఉత్పత్తిదారులుతమ వస్తువులు పంపిణీ చేయడానికి సొంత పంపిణీ సంస్థలు ఏర్పాటు చేసుకోవాలని. లేదా ఎక్కువ సంఖ్యలో టోకు ఏజన్సీలు ఇవ్వాలని శ్రీ పాయ్ సమావేశంలో పేర్కొన్నారు.

ఈ పద్ధతిలో రిటైల్ స్థాయిలో చాలవరకు ధరలు తగ్గగలవన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ప్రస్తుతం వున్న గిరాకీ తగ్గడంకు తట్టుకునే నిమిత్తం తమ ఉత్పత్తుల ధరలు తగ్గించుకోవాలని శ్రీ పాయ్ ఉత్పత్తిదారులకు సూచించారు.

రిటైల్ స్థాయిలో వస్తువుల ధరలు తగ్గించడానికి వ్యాపారులు వస్తువులనుంచి అమ్మాలన్న నిబంధనను పాటించడంలో అవసరమైన సడలింపు మంత్రి పేర్కొన్నారు.

రాష్ట్రాలలో పరిశ్రమలు నెలకొల్పే యువకులకు సహాయపడే నిమిత్తం తమ పరిశ్రమల సేవా సంస్థలు నెలకొల్పాలని సమావేశంలో సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వెనుకబడిన జిల్లాలలో పరిశ్రమలు నెలకొల్పేవారికి రక్షణ రాయితీలు నిర్వహించాలనికూడా వారు సూచించారు.

వారిశాఖకు ఉత్పత్తులు పెంపొందించడానికి ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాలను శ్రీ పాయ్ సభ్యులకు వివరించారు.

పరిశ్రమలకు పరపతి సౌకర్యాలు

సైనికులకు భీమా పథకం

జలంధర్, సెప్టెంబరు 1— సైనిక దళాలలోని వారందరికి జీవిత భీమా పథకాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు ప్రకటించారు.

జీవిత భీమా సంస్థ జలంధర్ డివిజన్ ఉద్యోగుల సభలో మాట్లాడుతూ ఆయన అలా అన్నారు.

ప్రతి సంవత్సరం 60 వేల మంది త్రివిధ దళాలనుంచి పదవి ఆరోగ్యంతో రిటైర్ అవుతున్నారని రక్షణ మంత్రి పేర్కొన్నారు.

మాజీ సైనికోద్యోగులు క్రమశిక్షణా జట్టులు, పౌరవ చూపించగలిగినవారు కనుక వారికి ఇన్సూరెన్స్ పనులను అప్పగించేయటం భీమా సంస్థ పథకాన్ని రూపొందించింది.

ఇన్సూరెన్స్ చేయించినంత త్వరగానే క్లెయిములనుబట్టి పరిష్కరించవలసిందని భీమా సంస్థ ఉద్యోగులకు రక్షణ మంత్రి సలహా ఇచ్చారు.

అతికష్టం పరిణామం రూపాయిలువ ఇప్పటికే తగ్గిపోయింది. ఈ పరిస్థితులలో క్లెయిములను పరిష్కరించడంలో ఇన్సూర్ చేసుకొన్నవ్యక్తికి ప్రతికూలమైన పరిణామాలనే కలత చెందగలడని కూడా శ్రీ సర్దార్ సింగ్ ఉద్యోగులకు హెచ్చరించారు.

అల్లిపూడి సర్పంచ్ తొలగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తుని, సెప్టెంబరు 2— తూర్పుగోదావరి జిల్లా అన్నవరం సమితికి చెందిన అల్లిపూడి పంచాయతీ సర్పంచ్ శ్రీ తుంగల తమ్మయ్యను పదవినుంచి తొలగిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వు చేసినది.

శ్రీ తమ్మయ్య ఆంధ్రరాష్ట్ర ఉద్యమం సందర్భంగా వరుసగా మూడునెలలు పంచాయతీని సమావేశపరచకపోవడం చేత జిల్లా కలెక్టరు ఆయనను పదవినుంచి తొలగించారు.

శ్రీ తమ్మయ్య ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ దాఖలుచేసికోగా, హైకోర్టు కొట్టివేసి, ఈమేరకు ఉత్తర్వు చేసినది.

ఆవిశ్వాసంచేత శ్రీ చింతలపూడి జగన్నాథానికి పదవీబాధ్యతలను గత నెల 21వ తేదీన అప్పచెప్పారు.

రాష్ట్రంలో గిరిజనాభివృద్ధి పథకాలకు కోటి రూపాయలు

కేంద్రం ఈ సంవత్సరం మంజూరు చేసినట్టు మంత్రి శ్రీ భాట్టం ప్రకటన

విశాఖపట్టణం, సెప్టెంబరు 1— ప్రభుత్వాన్ని కోరగలదని మంత్రి శ్రీ భాట్టం ఆంధ్రప్రదేశ్‌లోని మన్య ప్రాంతాల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం ఈ సంవత్సరం సుమారు కోటి రూపాయలు మంజూరు చేసినట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీ రామమూర్తి నేడిక్కడ ప్రకటించారు.

ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆ మొత్తాన్ని విశాఖపట్టణం, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్లుజిల్లాలోని గిరిజనాభివృద్ధి పథకాలకు పెచ్చించడం జరుగుతుందని, తూర్పుగోదావరి, మెహబూబ్ నగరం జిల్లాలలో అదనంగా రెండు పథకాలను అమలుపర్చనున్నట్టు ఆయన తెలియజేశారు.

రాష్ట్రంలో గిరిజనాభివృద్ధి పథకాలకు కేంద్రం కరచిన సంవత్సరం 70 లక్షలు మంజూరు చేసిందనికూడా ఆయన అన్నారు.

నిర్వహణ ఖర్చులు భరించడంలో సబ్సిడీ క్రింద గిరిజన సహకారసంస్థకు 83 లక్షలు ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం నిశ్చయించిందని మంత్రి పేర్కొన్నారు.

జులాలపై అంశీలను పరిశీలిస్తూ రిజర్వుబ్యాంకు గిరిజనాభివృద్ధి సంస్థకు కూడా సహాయంచేయడం అవసరమైందని, పరపతి పునరుద్ధరణకై రాష్ట్రం కేంద్ర కోరినట్టు నాగర్‌కోయిల్ వార్త.

భారీయెత్తున చోరీలకు పాల్పడిన ముగ్గురు యువకులు

విజయవాడలో అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 1— ఒరిస్సాలోని పూరి పట్టణంనుంచి తమిళనాడులోని ఊటీవరకు వివిధ ప్రాంతాలలో దొంగతనాలు చేశారన్న ఆరోపణపై విజయవాడకు చెందిన ముగ్గురు యువకులను పోలీసులు నేటిమధ్యాహ్నం ఇక్కడ అరెస్టు చేశారు. వీరినుంచి మొత్తం సుమారు 40 వేల రూపాయల విలువగల వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వీటిని ఆయా వ్యక్తులపద్ద యువకులు కాజేట్టుపెట్టారట.

వీరి వద్ద లభించిన వస్తువులలో ప్రత్యేకించి పేర్కొనదగిన వస్తువు జర్మనీలో తయారైన డబుల్ బ్యారెల్ పిస్టల్. ఊటీలోని ఒక వేసవి విశ్రాంతి కుటీరం నుంచి వీరు అపహరించారట. దీని విలువ ఎనిమిది వేలు వుంటుందని అంచనా.

ఒరిస్సాలోని పూరి పుణ్యక్షేత్రంలో అపహరించినట్టు చెప్పబడుతున్న విదేశీ తయారు అయిన మూవీ కెమెరాను కూడా పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

శ్రీశైలంలో అపహరించిన ఒక ట్రాన్సిస్టర్, విజయవాడలో అపహరించిన సుమారు అరువేల విలువగల వస్తువులు వీటిలో వున్నాయి.

విజయవాడ పట్టణ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వాడ్రేవు రామచంద్రరావు నేటి సాయంత్రం విలేకరులకు ఈ యువకుల నుంచి స్వాధీనపరచుకున్న వస్తువులను చూపుతూ. పుణ్యక్షేత్రాలలో వీరు అధికంగా నేరాలు చేసినట్టు ఆయన తెలిపారు.

తిరుపతిలోను, తిరుమల కొండపైన వీరు యాత్రికులనుంచి అపహరించినట్టుగా పేర్కొనబడుతున్న 50 సావరిన్‌ల బంగారం ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్టు శ్రీ రామచంద్రుడు చెప్పారు.

వీటిలో గొలుసులు, గాజులు, ఉన్నగు వివిధరకాల ఆభరణాలు వున్నాయి. తిరుపతిలోని భీమా లాడ్జిలోనే ఒక స్త్రీకి చెందిన 28 సావరిన్‌ల బంగారం ఆభరణాలు వీరు అపహరించారట.

ఒక విదేశీ కెమెరా, టైనామ్యిలర్స్, ఫ్యాన్లు, వీరెలు (కొత్తవి). టేపురికార్డరు వంటి సామానులు కూడా స్వాధీనం చేసుకున్న వస్తువులలో వున్నాయి.

21 నుంచి 23 సంవత్సరాల మధ్య వయసువున్న ముగ్గురు యువకులు విజయవాడకు చెందినవారే. వీరిలో బాడేపల్లి వెంకట రామారావు (23 సంవత్సరాలు) అనే యువకుని తండ్రి ఒక డాక్టరు. మిగిలిన ఇద్దరు యువకులు జూదాల వెంకటేశ్వరరావు (24 సంవత్సరాలు). డాగు మోహనరావు (సీతారామపురం— 21 సంవత్సరాలు).

బరితెగిన దుస్తులు ధరించి విద్యావంతులవలె కనిపిస్తున్న ఈ యువకులు పుణ్యక్షేత్రాలు, వేసవి విశ్రాంతి స్థలాలకు పరాగా వెళ్ళి దొంగతనాలు చేసే వారట.

ఈ సందర్భంగా క్రిమినల్ ప్రొసీజరు కోడ్ 41—192 సెక్షన్‌కింద కేసులు నమోదుచేశారు.

పట్టణ డి.ఎస్.పి. శ్రీ వాడ్రేవు రామచంద్రరావు పర్యవేక్షణలో సెంట్రల్ క్రైం ఇన్‌స్పెక్టరు శ్రీ నిడదవోలు సత్యనారాయణ తమ సిబ్బంది తోడ్పాటుతో నిందితులను అరెస్టుచేసి చోరీ అస్తిని స్వాధీనపరచుకున్నారు.

కడచిన వారం రోజులలో విజయవాడ పోలీసులు పెద్దమొత్తంలో చోరీ ఆస్తి స్వాధీనపరచుకోవడం ఇది మూడవసారి. బెంగాల్‌కు చెందిన యువకుని అరెస్టుచేసి 13 వేల విలువచేసే ఆస్తిని. ఒక సందర్భంలోను దొంగిలించబడిన స్కూటర్లను మరొక సందర్భంలోను పోలీసులు పట్టపరచుకున్నారు.

విశ్వ భారతి కొత్త వైస్ ఛాన్సలర్

శాంతినికేతన్, సెప్టెంబరు 2— విశ్వభారతి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌గా డాక్టర్ సురజిత్ సిన్హా నిన్న ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ఆరేళ్ళపాటు ఈ పదవిలో ఉంటారు.

'క్రమశిక్షణతో కష్టించిపనిచేయాలి'

కొత్తగూడెం సభలో కార్మికులకు మంత్రి శ్రీ బసిరెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, సెప్టెంబరు 2— దేశ సౌభాగ్యం కోసం కార్మికులు కష్టించి పని చేయాలని, 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలులో సహకరించాలని పరిశ్రమల మంత్రి శ్రీ పి. బసిరెడ్డి మొన్న ఇక్కడ కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

ఐ.ఎన్.టి.యు.సి.కి చెందిన కార్మికులను ఉద్దేశించి మంత్రి ప్రసంగిస్తూ, కుటుంబనియంత్రణ శస్త్రచికిత్స చేసుకున్న కార్మికులకు వెయ్యి రూపాయల భీమా పాలసీ బహూకరించడానికి సింగరేణి గనుల చైర్మన్ శ్రీ బి.ఎన్. రామన్ ప్రతిపాదించిన పథకాన్ని ప్రశంసించారు.

శ్రీ బి. ఎన్. రామన్ ప్రసంగిస్తూ, కార్మికులను అన్ని సౌకర్యాలు కలుగచేయాలనే పాలకవర్గం భావిస్తున్నదని అన్నారు. తాండూర్ బొగ్గుగనుల కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. కె. శ్రీనివాసన్ అధ్యక్షతవహించిన ఈ సమావేశంలో కార్మిక నాయకులు మహమ్మద్ షరీఫ్, శాసనసభ్యుడు శ్రీ చేకూరి కాశయ్య ప్రభృతులు కూడా ప్రసంగించారు.

చైర్మన్ శ్రీ బి.ఎన్. రామన్, జనరల్ మేనేజరు శ్రీ వి.ఎల్. కార్నాండ్, అడిషనల్ జనరల్ మేనేజర్ శ్రీ ఎం.కె.వి. సుబ్బయ్య, కలెక్టర్ శ్ర

గోన్‌సాల్వెజ్ నాయకత్వానికి సైన్యంలో ప్రాతికూల్యం

అనుకూల, ప్రతికూలవర్గాల సమాయత్తం

లిస్బన్, సెప్టెంబరు 2—ప్రధాని పదవినుంచి గోన్‌సాల్వెజ్‌ను తొలగించడంవల్ల దేశంలో అయిదువారాల నుంచి కొనసాగుతున్న సంక్షోభం తొంగిపోతే దని అధికారులు, రాజకీయ నాయకులు, పరిశీలకులు హెచ్చరిస్తున్న దశలోనే గోన్‌సాల్వెజ్‌కు సైనికదళాలలోగల అనుకూల ప్రతికూల వర్గాలు బాహాబాహీ తేల్చుకునేందుకు సిద్ధంగా వున్నాయి.

ప్రధాని పదవిని వైస్-అడ్మిరల్ జోసెఫ్ పినహీరోకి అప్పగించినదానికి ప్రతిగా గోన్‌సాల్వెజ్‌కు శుక్రవారంనాడు సైన్యాధిపతి పదవిని కట్టబెట్టాడు.

కొత్తగా ప్రధాని అయిన అజెవెడో నాయకత్వంలో వైస్ అడ్మిరల్‌గా పని చేశాడు. ఆయనకు ఏ రాజకీయ పార్టీతోను సంబంధం లేదని పేరు.

పోర్చుగల్ సర్వసైన్యాధిపతిగా గోన్‌సాల్వెజ్‌ను అంగీకరించడానికి పోర్చుగల్‌లోను, అట్లాంటిక్‌లో గల వాటి వలసలలోని పెక్కుమంది ప్రముఖ సైనిక మిలటరీ అధికారులు తిరస్కరించారు. అంతేగాక, ఏర్పడిన గందరగోళ పరిస్థితులలో అధ్యక్షుడు సంధవలసిందని ఆదేశించారు.

టిమర్‌లో అంతర్యుద్ధం

జకార్తా, సెప్టెంబరు 2— పోర్చుగీస్ టిమర్‌లో అంతర్యుద్ధాన్ని అణచడానికి తల పెట్టిన నాలుగుదేశాల పర్యవేక్షక దళంలో చేరగలమని మలేసియా ఇండొనీసియా ప్రభుత్వానికి తెలియజేసినట్టు తాత్కాలిక విదేశాంగ మంత్రి మొచ్ టార్‌కుసుమాత్మజ నిన్న ప్రకటించారు.

అంగోలా పరిస్థితి

లువాండా, సెప్టెంబర్ 2— అంగోలా విమోచనకోసం ప్రజాభిప్రాయాన్ని నడుపుతున్న ఎమ్. పి. ఎల్. ఎ. సంస్థ అదుపులోగల లువాండా దిశగా ఎఫ్. ఎన్. ఎల్. ఎ. దళాలు పురోగమించినట్టు ఇక్కడగల పోర్చుగీస్ హైకమిషన్ మొన్న ప్రకటించింది.

నేర విచారణలో హింసా పద్ధతులకు స్వస్తి

ముఖ్యమంత్రులకు శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2—పోలీసులు నేర విచారణలో హింసావిధానాలను విడనాడేలా చూడాలని కేంద్ర హోంమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నిన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు.

నేర విచారణలో, ముఖ్యంగా బలహీనవర్గాల వారిపై హింసావిధానాలు చేపట్టడం పట్ల శ్రీ రెడ్డి ఇటీవల ముఖ్యమంత్రులకు పంపిన సందేశంలో విచారం వ్యక్తం చేశారు.

ఫోరెన్సిక్ లాబరేటరీలను ఉపయోగించుకుని, శిక్షణపొందిన అధికారులతో, ఆధునిక, శాస్త్రీయ పద్ధతులతో నేర విచారణ జరపాలని ఆయన కోరారు.

తమ దృష్టికి వచ్చిన అన్ని కేసులను, ముఖ్యంగా బలహీనవర్గాలపై కేసులను నమోదు చేయవలసిన అవసరాన్ని శ్రీ రెడ్డి వక్కాణించారు.

చట్టరీత్యా కుటుంబ నియంత్రణ అమలు

డాక్టర్ కరణ్‌సింగ్ సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2— కుటుంబ నియంత్రణ అమలుకు ఆర్థికంగా శక్తిలు, చట్టరీత్యా కుటుంబ పరిమితి విధింపు పంటి పద్ధతులకు నిర్ణయం కైకొనవలసిన సమయం వచ్చినదని కేంద్రఆరోగ్య, కుటుంబనియంత్రణ శాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ నిన్న ఇక్కడ అన్నారు.

ప్రభుత్వం ఇంతవరకు స్వచ్ఛందంగా కుటుంబనియంత్రణ అమలుకు కట్టుబడి వున్నా, కొన్ని కఠిన చర్యలు అవశ్యకమని ఆయన అన్నారు.

కుటుంబనియంత్రణ జాతీయ సంస్థ ఏర్పాటుచేసిన గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి పుత్ర వియోగం

హైదరాబాద్, సెప్టెంబరు 2—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వీరమాతనేని వెంకటనారాయణ పెద్ద కుమారుడు శ్రీ వి. వెంకటరత్నం (వయస్సు 37) నిన్న ఇక్కడ మరణించారు. ఆయనకు భార్య, ఒకకుమారుడు, ఒకకుమార్తె వున్నారు.

శ్రీ వెంకటరత్నం ఇక్కడి రీజియనల్ రీసెర్చ్ లాబొరేటరీలో పనిచేస్తుండేవారు.

ఆయన భౌతికకాయాన్ని వారి స్వగ్రామం పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరుకు తీసుకువెళ్ళారు.

స్మగ్లర్ల పిటిషన్‌ల ఉపసంహరణ

సుప్రీంకోర్టు అనుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2—మైంటెనెన్స్ నిరోధక చట్టం కింద తమను డిటెన్షన్‌లో వుంచడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌లు ఉపసంహరించుకొనడానికి పెక్కుమంది స్మగ్లర్లకు నిన్న సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది.

ఈ రిట్ పిటిషన్‌లపై రోజులకొలదీ జరిగిన వాదప్రతివాదాలను కోర్టు సమీక్షించింది. ఈ సంవత్సరం మే నెలలో నెలవులమందు తన నిర్ణయాన్ని కోర్టు నిజర్వుచేసింది.

కొందరు పిటిషనర్ల తరపున న్యాయవాదిగా హాజరైన శ్రీ ఎ. కె. సేన్ ప్రాథమిక హక్కులు అమలును నిలుపుదలచేస్తూ ఇటీవల రాష్ట్రపతి ఉత్తరువు జారీచేసినప్పట్నుంచి పిటిషన్‌లు ఉపసంహరించుకొంటున్నట్టు కోర్టు బెంచికి తెలియజేశారు. ఈ బెంచిలో ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. రే, న్యాయమూర్తులు శ్రీ హెచ్. ఆర్. ఖన్నా, శ్రీ కె. కె. మాథ్యూ, శ్రీ ఎం. హెచ్. బేగ్, శ్రీ వై. వి. చంద్రచూడ్ సభ్యులుగా వున్నారు.

అటార్నీ-జనరల్ శ్రీ నిరేన్‌డే పిటిషన్‌ల ఉపసంహరణకు చేసిన విజ్ఞప్తిని ప్రతిఘటించారు. ప్రాథమిక హక్కుల అమలును నిలుపుదల చేస్తూ రాష్ట్రపతి ఉత్తరువు జారీ చేసినప్పటికే పిటిషన్‌లను కోర్టులు విచారణ జరపవచ్చునన్న విషయమై తుది నిర్ణయం చేయడానికి వీలుగా వాటి విచారణ శీఘ్రంగా జరిగేటట్టు చూశామని ఆయన తెలియజేశారు.

వాల్టేర్ రైలుమార్గంలో పార్సెల్ ట్రెయిన్లు ప్రారంభం

వాల్టేర్, సెప్టెంబర్ 2— వాల్టేర్ డివిజన్‌లోని అత్యంత ప్రమాదకరమైన పర్వత కనుమలలోని రైలుమార్గంలో మొన్న ప్రయోగాత్మకంగా భారత రైల్వేలకు చెందిన 1.5 కిలోమీటర్ పొడవుగల గుడ్సు రైలును నడిపారు.

ఈ రైలుకు తొమ్మిదివేల టన్నుల కాకిరాయి నింపిన వ్యాగన్లతోపాటు ఆరు ఎయిర్-బ్రేక్‌పిఛెడ్ డీజిల్ ఇంజన్లు అమర్చారు.

ఈ గుడ్సు రైలు ఒరిస్సాలోని సిమిలీగుడా స్టేషన్ నుంచి బయలుదేరి, 471 కిలోమీటర్ల దూరంగల వాల్టేరు కిరండల్ బ్రాడ్‌గేజి రైలుమార్గంపై దిగువకు ప్రయాణించింది. ఆ రైలు మార్గం సముద్ర మట్టానికి వెయ్యి మీటర్ల ఎత్తున కనుమలలో వున్నది.

ఇండియన్ రైల్వేస్ రిసెర్చి, డిజైన్స్, స్టాండర్డ్ ఆర్గనైజేషన్ ఆగ్నేయ రైల్వేలకు చెందిన లక్నో వాల్టేర్ డివిజన్ సంయుక్తంగా ఈ స్పెషల్ పార్సెల్ ట్రెయిన్లను ప్రయోగాత్మకంగా రెండు నెలలపాటు నడుపుతారు. అనంతగిరి ఘాట్ సెక్షన్ కొనసాగుతున్నాయి. కనుమ రైలుమార్గంలో 60 కిలోమీటర్ల మేరకు 55 టన్నెల్స్ వున్నాయి.

ప్రధాని 20 సూత్రాల కార్యక్రమాన్ని బలపరుస్తూ విశాఖపట్నంలో జరిగిన బ్రహ్మాండమైన ఊరేగింపు అగ్రభాగంలో జీపుపై అమర్చిన ప్రధాని ఇందిరా గాంధి చిత్రపటాన్ని ఫోటోలో చూడవచ్చు (మరికొన్ని ఫోటోలు 5 వ పేజీలో)

విజయవాడ-గూడూరు రైల్వే విద్యుదీకరణ పనిప్రారంభం

బిట్రగుంట సమీపంలో మొదటి స్తంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 2—విజయవాడ—గూడూరు రైలుమార్గం విద్యుదీకరణ పథకంలో మొదటి విద్యుత్ స్తంభాన్ని బిట్రగుంట చేరువలోని శ్రీ వేంకటేశ్వరపాలెంలో నిన్న పాతడంతో ఈ పథకం పనిలో రెండవ ఘట్టం ప్రారంభమయింది.

ఈ విద్యుదీకరణ పథకంలో మొదటి ఘట్టం పని ఈ సంవత్సరం పునాదులు త్రవ్వడం. మొత్తం 740 కిలోమీటర్ల నిడివిగల ఈ మార్గంలో 260 కిలోమీటర్ల మార్గం ప్రక్కన ఈ పునాదుల్ తవ్వకం పని ఇంతవరకు పూర్తిఅయిందని రైల్వే శాఖ విడుదల చేసిన ప్రకటన తెలుపుతున్నది.

మొత్తం 15,000 స్తంభాలను నాటుతారు. వాటిపై విద్యుత్ ప్రసారంచేసే ఓవర్ హెడ్ వైర్లు అమరుస్తారు. విజయవాడ—గూడూరు రైలుమార్గం విద్యుదీకరణలో మొత్తం 6,000 టన్నుల ఉక్కును ఉపయోగిస్తారని ఆ ప్రకటనలో వున్నది.

నిన్న నాటిన స్తంభం రాయపూర్‌లోని రైల్వే కర్మాగారంలో తయారయింది. దెస్ట్-క్రాంప్టన్ ఇంజనీరింగ్ కంపెనీ దాన్ని నాటింది. శ్రీ వేంకటేశ్వరపాలెం నుంచి ఒంగోలువైపుకు స్తంభాలు నాటే పని జరుగుతుంది.

బిట్రగుంటనుంచి ఒంగోలుకు 190 కిలోమీటర్ల రైలుమార్గం ప్రక్కన, దాటల నుంచి కృష్ణా కెనాల్‌కు 300 కిలోమీటర్ల నిడివి రైలుమార్గం ప్రక్కన స్తంభాలకు పునాదుల తవ్వకం పని వచ్చే మార్చినాటికి పూర్తి చేయాలని రైల్వే అధికారులు సంకల్పించినట్టు ఈ ప్రకటనలో వున్నది.

పోతే, స్టేషన్లవద్ద రంగుల సిగ్నల్స్ నెలకొల్పడం కమ్యూనికేషన్ లైన్ల నిర్మాణం వంటి పనులను గురించి ఈ ప్రకటనలో ప్రస్తావించి, దాటల, నిడుబ్రోలు స్టేషన్లలో కలర్ సిగ్నలింగ్ ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో చుందూరు — అమ్మనబ్రోలు మధ్య ఇంకా ఎనిమిది స్టేషన్లలో కలర్ సిగ్నలింగ్ ఏర్పాటు చేశారు. 100 కిలోమీటర్ల రైలుమార్గం వెంట టెలికమ్యూనికేషన్ కేబుల్సు అమర్చారు.

ఓవర్ హెడ్ పరికరాలను అమర్చే పని, పునాదుల త్రవ్వకం పని చాలా ప్రోత్సాహకరంగా జరుగుతున్నదని, ఈ రైలుమార్గం విద్యుదీకరణ పని 1978-79 కి పూర్తవుతుందనుకొంటున్నదని ఈ పత్రికా ప్రకటనలో వున్నది.

వర్ధమాన దేశాల విజ్ఞప్తి

వాషింగ్టన్, సెప్టెంబరు 2—మూడవ ప్రపంచ దేశాలు తమ ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా వున్న దృష్ట్యా సహాయాన్ని ఇనుమడింప చేయవలసిందిగా పారిశ్రామిక దేశాలను, అంతర్జాతీయ ద్రవ్య సంస్థలను విజ్ఞప్తి చేశాయి.

ఇరవై నాలుగు వర్ధమాన దేశాల ప్రతినిధులు ప్రపంచం బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య సంస్థల సంయుక్త వార్షిక సమావేశం జరగనున్న దృష్ట్యా తమ అభిప్రాయాలను పేర్కొంటూ సంయుక్త ప్రకటనను విడుదల చేశాడు.

పారిశ్రామిక దేశాలు తమ దిగుమతులను తగ్గించుకొనడం వర్ధమాన దేశాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు గల ప్రధాన కారణాలలో ఒకటని వారు పేర్కొన్నారు.

వర్ధమాన దేశాల వాణిజ్యపు చెల్లింపులలో వ్యత్యాసాలు విపరీతంగా పెరిగిపోయాయని. ప్రస్తుత పరిస్థితి కొనసాగిన పక్షంలో తమ భవిష్యత్తు నిరాశాజనకం కాగలదని ఈ ప్రకటనలో స్పష్టం చేశారు.

అధికార అభివృద్ధి సహాయం విషయమై జరిగిన అంతర్జాతీయపు ఒప్పందాలను నెరవేర్చాలని సంపన్న దేశాలకు వారు విజ్ఞప్తి చేశారు.

దానున్న మాసాలలో ఆర్థిక సహాయంలో మిగిలిన భాగాన్ని సమర్థవంతంలో ఐ.ఎం.ఎఫ్. బాధ్యత గురుతరమైనదని వారు ఉద్ఘాటించారు.

ఇరవై నాలుగు దేశాల సమావేశానికి శ్రీలంక సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ శ్రీ హెచ్. ఇ. పెన్నెగూన్ అధ్యక్షత వహించారు.

ప్రభుత్వ కట్టుదిట్టాలవల్ల ఉక్కు ధరల తగ్గుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2—అత్యయిక పరిస్థితి ప్రకటించిన తర్వాత రెండునెలల కాలంలో ప్రభుత్వం గైకొన్న సూతన చర్యలను పరిశీలిస్తే నివారణ చర్యలు, ఉత్పత్తి పెంచడానికి మూలధార యంత్రాంగాన్ని మెరుగుపరచడమనే రెండు అంశాలతో కూడిన వ్యూహం కనిపిస్తుంది.

ఆర్థిక నేరాలకు వ్యతిరేకంగా కఠిన చర్యలలో భాగంగా, ఉక్కు తదితర ముడి పదార్థాల దుర్వినియోగాన్ని అరికట్టడానికై ఇనుము, ఉక్కు కంట్రోల్ అధికారులు సంస్థలపై ఆకస్మిక దాడులను అధికం చేశారు.

అక్రమ పద్ధతులను అవలంబించిన 166 సంస్థలకు ముడి పదార్థాల సరఫరా నిలిపివేశారు. దాడులసంఖ్య 221 నుంచి 258 కి పెరిగింది.

ఈ దాడుల ఫలితంగా ఉక్కుతమ్మెలు, దూలాలు వంటి వస్తువుల ధరలు తగినంతగా తగ్గినవి.

1974 జూలై నెలనాటి ధరలతోపోల్చిచూస్తే, గత జూలై నెలలో ధరల తగ్గుదల 10 నుంచి 50 శాతందాకాఉన్నది. ఎంతో కష్టంమీదకాని లభించని వలకాం ధర గత సంవత్సరం జూలైలో మద్రాసులోటన్నుకు 7304 రూపాయలు కాగా ఈ సంవత్సరం జూలై నెలలో ధర 3200 రూపాయలకు తగ్గినది.

తన్పు సమాచారం తెలిపి ఉక్కు కోటాలను పొంది దానికి బ్లాక్ మార్కెట్‌లో విక్రయించిన నాలుగు సంస్థలపై సి.బి.ఐ కేసులు నమోదు చేసింది. ఆవిసీలివరులైన పలువురు అధికారులను సి.బి.ఐ. పట్టుకొన్నది.

ప్రభుత్వ రంగ బ్యాంకుల ఇద్దరు సీనియర్ అధికారులు, దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీ డివిజనల్ ఇంజనీర్ ఇళ్ళపై దాడులు జరిపి, వారు తమ అధికారాన్ని దుర్వినియోగ పరచడానికి సంబంధించిన సాక్ష్యాధారాలను పట్టుకోవడం జరిగింది.

రైల్వేల నిర్వహణ సామర్థ్యం పెంచడానికి. అక్రమాలను అరికట్టడానికి జరిపిన దాడులలో జూలై 1, ఆగస్టు 16 మధ్య కాలంలో 3 లక్షల మంది టిక్కెట్టులేని ప్రయాణీకులను పట్టుకొన్నారు. 28 వేల మందికి జైలుశిక్ష విధించారు. 37 లక్షల రూపాయల పెనాల్టీలు వసూలు చేశారు.

శతాబ్దాంతానికి ఏడున్నర కోట్ల టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యం

శ్రీ చంద్రజీత్ యాదవ్ సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2—ఈ శతాబ్దాంతంనాటి కనీసం ఏడున్నర కోట్ల టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంగా స్వీకరించాలని కేంద్ర మంత్రులు, ఉక్కు పరిశ్రమ శాఖ సహాయ మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ సూచించారు.

బొకారో కర్మాగార విస్తరణతో ఉక్కు ఉత్పత్తి పాదపం 90 లక్షల టన్నులకు పెరగగలదని, అభివృద్ధి రేటు ఈలాగే కొనసాగితే శతాబ్దాంతానికి ఏడున్నర కోట్ల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించవచ్చునని ఆయన అన్నారు.

వర్ధమాన దేశాల వాణిజ్యపు చెల్లింపులు

వర్ధమాన దేశాలు తమ దిగుమతులను తగ్గించుకొనడం వర్ధమాన దేశాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు గల ప్రధాన కారణాలలో ఒకటని వారు పేర్కొన్నారు.

వర్ధమాన దేశాల వాణిజ్యపు చెల్లింపులలో వ్యత్యాసాలు విపరీతంగా పెరిగిపోయాయని. ప్రస్తుత పరిస్థితి కొనసాగిన పక్షంలో తమ భవిష్యత్తు నిరాశాజనకం కాగలదని ఈ ప్రకటనలో స్పష్టం చేశారు.

అధికార అభివృద్ధి సహాయం విషయమై జరిగిన అంతర్జాతీయపు ఒప్పందాలను నెరవేర్చాలని సంపన్న దేశాలకు వారు విజ్ఞప్తి చేశారు.

దానున్న మాసాలలో ఆర్థిక సహాయంలో మిగిలిన భాగాన్ని సమర్థవంతంలో ఐ.ఎం.ఎఫ్. బాధ్యత గురుతరమైనదని వారు ఉద్ఘాటించారు.

ఇరవై నాలుగు దేశాల సమావేశానికి శ్రీలంక సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ శ్రీ హెచ్. ఇ. పెన్నెగూన్ అధ్యక్షత వహించారు.

ప్రముఖ సంగీత విద్వాంసుడు శ్రీ తారాపద్ చక్రవర్తి మృతి

కలకత్తా, సెప్టెంబర్ 2— పశ్చిమ బెంగాల్‌లోని ప్రముఖ శాస్త్రీయ సంగీత విద్వాంసుడు శ్రీ తారాపద్ చక్రవర్తి నిన్నఇక్కడ మృతిచెందారు.

ఆయన వయస్సు 67 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

1973 లో అయనకు పద్మశ్రీ అవార్డు లభించింది.

శ్రీ మహమూద్ బట్ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైనట్లు లక్నో వార్త.

"సమాజంలో మార్పులకు మహిళలు కృషిచేయాలి"

— ప్రధాని శ్రీమతి గాంధి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2— సంప్రదాయికమైన విలువలను విస్మరించకుండా సమాజంలో మార్పులు తీసుకురావడంలో నాయకత్వం వహించవలసిందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు మహిళలను కోరారు.

మూడు రోజులపాటు ఇక్కడ జరిగే రాష్ట్ర సౌంఘిక, సంక్షేమ సలహాసంఘం అధ్యక్షుల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ ప్రధాని ఈ విజ్ఞప్తి చేశారు.

భారతీయ మహిళలు వివిధ సమస్యలను ఎదుర్కొంటున్నారని, మహిళల హక్కులను రక్షించవలసి వుండటమే కాకుండా, సమాజంలో సభ్యతను, అవసరాలను నిలబెట్టవలసి వుందని ప్రధాని అన్నారు.

ప్రజలు పెక్కు సవాళ్ళను ఎదుర్కొంటున్న నేటి ప్రపంచంలో, పురుషులు మూల విశ్వాసాలను, పాత ధోరణులను తక్కువచేసే లోనుకావటంలేదన్నారు. మహిళ పరిస్థితిని మెరుగు పరచవలసిన అవసరాన్ని ప్రజలు గుర్తించాలని ఆమె చెప్పారు.

దేశం చాలా పెద్ద సమస్యలను ఎదుర్కొంటున్నదని, ఏ ఒక సంస్థ గాని, ప్రభుత్వంగాని వాటిని పరిష్కరించజాలవని శ్రీమతి గాంధి చెప్పారు. మహిళపట్ల పురుషులు, తక్కువ కులాలపట్ల అగ్రకులాలు, ఒక మతంవారి పట్ల మరొక మతం వారి వైఖరులలో మార్పులు తీసుకు రాకపోతే, అభివృద్ధి కార్యక్రమాలు జయప్రదంకావని ఆమె వివరించారు.

కేంద్ర సాంఘిక, సంక్షేమ సంఘం అమోఘమైన కృషిచేస్తున్నదని, రాజకీయాలలో పాల్గొనడం ఇష్టంలేని, సాంఘిక కార్యక్రమంలో ఆసక్తి కలిగిన పెక్కుమంది మహిళలను రంగంలోకి తీసుకొచ్చిందని ప్రధాని తెలియజేశారు.

పిల్లలలో మంచి అలవాట్లు నేర్పడంలో మహిళల పాత్ర వుందని ఆమె చెప్పారు.

వైకింగ్ ప్రయోగం వాయిదా

కేప్‌కెనావరల్, సెప్టెంబరు 2—అంగారక గ్రహంపై పరిశోధనల నిమిత్తం ప్రయోగించదలచిన వైకింగ్-2 ప్రయోగాన్ని అమెరికా వాయిదా వేసింది. చివరి క్షణంలో ఈ వ్యోమనౌక రేడియో పరికరాలలో కన్పించిన లోపం ఫలితంగా దాని ప్రయోగం వాయిదా పడింది.

ఆకాశవాణి

గురువారం, సెప్టెంబరు 4

విజయవాడ

ఉ॥ 7-30 విశ్వసంగీతం, 8-20 చిన్నముత్తేవి సూర్యప్రకాశరావు: నాదస్వరం, మ॥ 11-45 అప్పర్ ప్రైమరీ స్కూల్స్ 12-05 గంగూబాయి హంగల్, 1-20 చిత్రతరంగిణి, 2-10 చిన్నముత్తేవి సూర్యప్రకాశరావు: నాదస్వరం, సా॥ 7-15 పంటసీమలు; పనిపాట్లు "అరటి సాగు" 1వ భాగం నిర్వహణ: ఇ.వి.ప్రసాదరావు 7-45 జానపదగేయాలు. 8-00 రసమంజరి. 8-05 సాహిత్యసుధ.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-30 లలితసంగీతం. 7-45 పందా వసజ: గాత్రం, మ॥ 11-45 అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌కు. 12-05 పందా వసజ: గాత్రం, 1-10 చిత్రసీమ, 1-30 గ్రామలక్ష్మి "రామరాజ్యం" సీరియల్ నాటిక 1వ భాగం రచన,నిర్వహణ జీడిగుంట రామచంద్రమూర్తి పాటలు, ఉత్తరాలు. సా॥ 5-30 పందా వసజ: గాత్రం. 7-45 చిత్రసీమ. 8-00 పుస్తక పరిచయం డాక్టరు ఎస్. వి. రామారావు, 8-15 లలితసంగీతం బృందగానం,8-30 అభిప్రాయవేదిక. 8-45 జానపదగేయాలు 9-30 ప్రాంతీయసంగీతం.

హైదరాబాద్—బి

ఉ॥ 9-00 శ్రీకాంత్ బాబరే: గాత్రం, మ॥ 2-30 ప్రాథమికోన్నత పాఠశాలలకు (ఉర్దు) 2-50 సుగంసంగీత్. రా॥ 8-05 రాష్ట్రీయగీత్. 8-25 శ్రీకాంత్‌బాబరే: గాత్రం, 8-35 సుగంసంగీత్. 9-00 శ్రీకాంత్‌బాబరే: గాత్రం.

యువవాణి

ఉ॥ 7-05 కర్ణాటక సంగీతం. 7-50 రేడియో కళాశాల. చిత్రసీమ.

విశాఖపట్టణం

ఉ॥ 7-30 బి. వి. రామన్. బి. వి. లక్ష్మణన్: గాత్రం, మ॥ 12-00 పదుమంజరి. సా॥ 7-45 శ్రోతలు కోరిన పాటలు, 8-15 నాటిక. 8-30 శ్రోతలు కోరిన పాటలు.

కడప

ఉ॥ 7-45 సంగీతామృతం: రాధ, జయలక్ష్మి: గాత్రం. మ॥ 12-05 డి.శేషగిరిరావు: గాత్రం, సా॥ 5-30 మైసూర్ ఎ. రాజాస్వామి అయ్యంగార్: వీణ, 7-15 వాడిపెంటలు: 'పాడిగేదెల మేపుపోషణ' చిత్తూరు జిల్లా పెద్దరిసరీ ఆఫీసరు సి. హనుమంతరావుతో పరిచయం. 'పాడిగేదెల పోషణలో నా అనుభవం' బంగారుపాలెం సమితి (చిత్తూరు జిల్లా) మొగిలి గ్రామవాస్తవ్యుడు వై. మొగిలిరెడ్డితో పరిచయం.

12 కోట్ల రూపాయల రైల్వే సామగ్రులు టాంజానియాకు ఎగుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2— 12 కోట్ల రూపాయల విలువగల రైలు ఇంజన్లు, బోగీలు మొదలైన రైల్వే సామగ్రులను టాంజానియాకు ఎగుమతి చేయడానికై ఒప్పందంపై సంతకాలు చేశారు.

ప్రాజెక్ట్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ టి. డి. మహాజన్, టాంజానియా హైకమిషనర్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ ఒప్పందం క్రింద 30 పెట్రోల్ టాంక్ వేగన్లు, 17 ప్యాసింజర్ కోచ్‌లు, అయిదు స్టీమ్ ఇంజన్లు, 15 డీజిల్ ఎలక్ట్రిక్ ఇంజన్లు, పిడిధాంపు భారతదేశం సరఫరా చేస్తుంది.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరునోటీసునెం.5/1975-76

తేదీ 19-8-1975

K 2 కంట్రాక్టుల్లోపై దిగువ తెలియజేయబడిన పనులు చేయుటకు సీలు వేసిన టెండర్లు ఆర్.టి.సి రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుంచి 26-9-1975 తేదీ మ॥ గం. 3-00ల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. విజయవాడ వారికి తీసుకోబడి, తిరిగి అదే రోజు మ॥ గం. 3-30లకు చదవబడును.

క్రమ సంఖ్య	పనియొక్క వివరము	టెండరు ఫారం వెల	ధరావతు	పూర్తి చేయు కాలము
			రు.	రు.పై.	
1	2	3	4	5	6
1.	నెల్లూరునందలి డిపోయార్డునందు రెవెలింగ్, సాయిలింగ్ మరియు మెటలింగ్ చేయుట	K2	2,025/-	26-00	4నెలలు
2.	నెల్లూరు బస్‌స్టేషను నందు షాపులు నిర్మించుట	K2	2,500/-	26-00	4నెలలు
3.	ఒంగోలు డిపోవద్ద కాంపౌండు గోడను తిరిగికట్టుట	K2	420/-	15-60	2నెలలు
4.	నెల్లూరు బస్‌స్టేషను యార్డునందు రెవెలింగ్,సాయిలింగ్ మరియు మెటలింగ్ చేయుట	K2	2,300/-	26-00	4నెలలు
5.	నెల్లూరునందలి సిబ్బందియొక్క క్వార్టర్లయందు 4'-0" ఎత్తుగల కాంపౌండు గోడ కట్టుట మరియు అస్బెస్టాస్ రోల్డు తయారి మరియు ఫిక్సింగు నిలుపుట	K2	480/-	15-60	2నెలలు
6.	రాజమండ్రినందు స్టోర్సు, పైప్లు అండ్ హార్డ్‌వేర్ అనెక్స్-II మరియు ఎం.సి. యొక్క ఆఫీసుకు షెడ్డింగులు నిర్మించుట	K2	2,400/-	26-00	4నెలలు
7.	రాజమండ్రినందు అనెక్స్ ఆర్. సి. సి. యార్డులో స్టోర్సు టూల్‌రూమ్ మరియు ఎం. సి. యొక్క రూమ్ అనెక్స్-I వరకు నిర్మించుట	K2	1,200/-	26-00	4నెలలు
8.	సైకిలు షెడ్లు, స్మిరీ మరియు సెప్టిక్ టాంక్, ఎఫ్. టి. బి. సి. నిర్మాణము (రాజమండ్రివద్ద కొన్ని అయితములు)	K2	1,600/-	26-00	4నెలలు
9.	రాజమండ్రి డిపోయార్డునకు లెవెలింగ్ మరియు మెటలింగ్ చేయుట	K2	2,000/-	26-00	4నెలలు
10.	రాజమండ్రివద్ద 7'-0" ఎత్తుగల కాంపౌండు గోడ నిర్మించుట	K2	1,750/-	26-00	4నెలలు
11.	రాజమండ్రినందు 30'-0" × 40'-0" సైజుగల వాషింగ్ ప్లాట్‌ఫారమ్ నిర్మించుట	K2	270/-	15-60	4నెలలు
12.	విశాఖపట్నంవద్ద మోడెల్ నిర్మించుట	K2	8,500/-	52-00	6నెలలు
13.	తిరుపూరునందలి గేరేజి ఎక్స్‌టెన్షన్ (సివిల్ వర్కు)	K2	900/-	15-60	4నెలలు
14.	నల్లగొండ డిపోనందలి 50' × 20'కల గారేజికి ఎలక్ట్రిఫికేషన్	K2	625/-	15-60	2నెలలు
15.	విశాఖపట్నం నందు హైటెక్ నిర్మాణం కట్టుట	K2	15,000/-	52-00	9నెలలు
16.	అమలాపురంనందు స్టోర్సు, పైప్సు అండ్ హార్డ్‌వేర్ అనెక్స్-II మరియు ఎం.సి యొక్క కార్యాలయముల నిర్మించుట	K2	2,400/-	26-00	4నెలలు
17.	అమలాపురం వద్ద స్టోర్సు, టూల్ రూం మరియు ఎం. సి యొక్క రూము అనెక్సు-I కొరకు ఆర్.సి.సి యార్డులో అనెక్స్ నిర్మించుట	K2	1,450/-	26-00	4నెలలు
18.	అమలాపురం వద్ద ఎఫ్.టి.బి.సి సైకిల్ షెడ్, స్మిరీ మరియు సెప్టిక్ టాంక్ నిర్మించుట	K2	800/-	15-60	4నెలలు
19.	అమలాపురం వద్ద డిపో యార్డునకు రెవెలింగ్ మరియు మెటలింగ్	K2	10,400/-	26-00	4నెలలు
20.	అమలాపురం వద్ద 7'-0" ఎత్తుకల కాంపౌండు గోడ నిర్మించుట	K2	6,800/-	26-00	4నెలలు
21.	అమలాపురంవద్ద 30' × 40" సైజు వాషింగ్ ప్లాట్‌ఫారము నిర్మించుట	K2	500/-	15-60	2నెలలు
22.	నెల్లూరు బస్ స్టేషనుకు ఎలక్ట్రిఫికేషన్ చేయుట	K2	2,000/-	26-00	2నెలలు
23.	ఇబ్రహీంపట్నం వద్ద 2'-0" డయా హ్యూమి పైపు కల్వర్టు నిర్మించుట మరియు బస్ స్టేషను యార్డులో రెవెలింగ్ మరియు మెటలింగ్	K2	810/-	15-60	2నెలలు

టెండరు షెడ్యూళ్ళు సప్లయి కొరకు పెట్టుకొనే దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. విజయవాడవారి పేరులో వ్రాసి దానిలో పాటుగా - టెండరు షెడ్యూళ్ళు ఖరీదు ఎగ

చిన్నరైతుల సంక్షేమానికి 30 కోట్ల వ్యయం: విజయనగరంలో శ్రీరత్నసభాపతి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, సెప్టెంబరు 2— ఈ ఏడాది సన్నరాష్ట్ర రైతుల సంక్షేమానికి 30 కోట్ల రూపాయల ఖర్చు చేయనున్నట్టు ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ సెంట్రల్ భూమి తనఖా బ్యాంకు వర్కర్స్-ఇన్-చార్జి శ్రీ వి. రత్నసభాపతి మొన్న ఇక్కడ చెప్పారు.

నెల్లిమర్ల పంచాయతీ సమితి గ్రామీణ విద్యుదీకరణ పథకానికి ప్రారంభోత్సవం చేస్తూ నన్నారు. పర్యవసరగతి రైతుల అవసరాలను తీర్చడానికి ఎక్కువ కృషి జరగగలదని ఆయన అన్నారు.

కాస్త్రీయ, ప్రయోజనకరమైన, ఉత్పత్తి కార్యక్రమాలను రైతులకు ముమ్మరం చేయనున్నట్టు ఆయన తెలిపజేశారు.

సముద్రతీర ప్రాంతంలో కొబ్బరి తోటలు వేయడానికి పథకాలను రూపొందిస్తున్నట్టు శ్రీ రత్నసభాపతి వెల్లడించారు.

మైనర్ ఇరిగేషన్, పశ్చిమ పరిశ్రమ అభివృద్ధికి 55 కోట్ల రూపాయల వ్యయం కాగల పథకాన్ని వ్యవసాయ ఆర్థిక సహాయ సంస్థకు పంపినట్టు ఆయన చెప్పారు.

నెల్లిమర్ల సమితిలో ఎనిమిది గ్రామాల విద్యుదీకరణకు విద్యుచ్ఛక్తి శాఖ డివిజనల్ ఇంజనీర్ శ్రీ ఎం. రామకృష్ణారావుకు 2.68 లక్షల చెక్కు అందజేశారు.

సభకు అసిస్టెంటు కలెక్టరు శ్రీ వి. వి. జవహరి అధ్యక్షత వహించారు.

కోపరేటివ్ భూమి తనఖా బ్యాంకు స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎ. గురుప్రసాదరావు స్వాగతం చెప్పారు.

సమితి అధ్యక్షుడు శ్రీ వి. వి. ఎన్. ఎస్. రామరాజు, శాసనసభ్యులు శ్రీ పి. సాంబశివరాజు, శ్రీ జి. సూర్యనారాయణ, శ్రీ ఎం. నరసింహారావు ప్రభృతులు ప్రసంగించారు.

ప్రధాని 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని బలపరుస్తూ విశాఖపట్నంలో జరిగిన ఊరేగింపు. దానికి నాయకత్వం వహించిన లోకసభ సభ్యులు శ్రీ బొడ్డెపల్లి రాజగోపాలరావును, మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజును ఫొటోలో చూడవచ్చు

శ్రీకాళహస్తిలో శ్రీ ఆచార్య షష్ట్యబ్ది

"భాషావాచస్పతి" బిరుద ప్రదానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 2—చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి దేవాలయ ప్రాంగణంలో ఇటీవల 'తాదాచార్య శ్రీ' శ్రీ వి.ఆర్. ఆచార్యకు ఆయన షష్ట్యబ్ది పూర్తయ్యిన సందర్భంగా ఘనంగా సన్మానించి 'భాషావాచస్పతి' బిరుదును ప్రదానం చేశారు.

సన్మాన సభకు శ్రీ సి. జమదగ్నిశర్మ అధ్యక్షత వహించారు. సన్మాన సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. కె. వరకురాపు గురుకుల్, ఉపాధ్యక్షులు శ్రీ జి. వి. నరసింహారావు సన్మానితుని, వక్తలను పరిచయంచేశారు. సహోపాధ్యాయ శ్రీ సుబ్బరామదాసు సభను ప్రారంభించారు.

శ్రీ ఆచార్య విద్యా, సాహితీ రంగాలలో చేసిన సేవలను ప్రకటిస్తూ శ్రీయుతులు కె. సభ, కందస్వామిరెడ్డి, వి. సుబ్బారెడ్డి, కె. వెంకటరామయ్య, లగడపాటి ఫస్ట్సర్, వి. శ్రీనివాసాచారి, ముకుందం, వి. ఎస్. కాత్య, ఆముదాల సుబ్బారాయలు, పప్పూరి, వెంకటరామయ్య ప్రభృతులు గద్య, పద్య, రచనలను వివిధపిస్తూ ప్రసంగించారు.

కంచికామకోటి పీఠాధిపతి స్వామి చంద్రశేఖరేంద్రసరస్వతి ఆశీస్సుపత్రాన్ని మాతనవస్త్రాలను శ్రీఆచార్యకుపంపారు.

శ్రీ వి. రామస్వామి ముదలియార్, శ్రీ కె. రామమూర్తి, మరి పెక్కుమంది ప్రముఖులు అనేక సంస్థల తరఫున శ్రీ ఆచార్యను సన్మానించారు.

ఈ సందర్భంగా శ్రీ ఆచార్య సన్మాన సంచికను కూడ ప్రచురించారు.

కేరళలో పేరుమోసిన దొంగల ముఠాకు చెందిన వల్లూరిని అరెస్టుచేసినట్టు కొట్టాయం వార్త.

వర్గీకృత ప్రకటనలు

కావలెను

జవహర్ భారతి స్కూల్ ఆఫ్ పోస్టు గ్రాడ్యుయేట్ స్టడీస్, రవీంద్రనగర్

యం.ఏ. (ఎకనామిక్స్) మరియు యం.కామ్. కోర్సులలో ప్రవేశమునకు దరఖాస్తులు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ యొక్క బి.ఏ. మరియు బి.కామ్. పరీక్షలు ప్రకటించిన 20 రోజుల లోపల కోరబడుచున్నవి. వారికి సంబంధించిన సబ్జక్టులలో 45 శాతము మార్కులు తెచ్చుకొన్న విద్యార్థులు అర్హులు. నిర్ణీత దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టస్ లను, స్పెషల్ ఆఫీసర్, జవహరు భారతి స్కూల్ ఆఫ్ పోస్టుగ్రాడ్యుయేట్ స్టడీస్, రవీంద్రనగర్, కాకినాడ తాలూకా, నెల్లూరు జిల్లా, ఆంధ్ర. వారికి రూ. 10/—లు మనీ ఆర్డరు లేక పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపి పొందవచ్చును.

యం. ఏ. ఫైనల్ మరియు ఎం.కామ్. ఫైనల్ క్లాసులు 15-9-75 నుండి ప్రారంభింపబడును. ఫైనల్ క్లాసులలో కొన్ని సీట్లు మాత్రమే వున్నవి. ప్రీవియస్ పరీక్షలలో 45 శాతము మార్కులను తగ్గని వారు మాత్రమే ప్రవేశమునకు అర్హులు.

రవీంద్రనగర్ డా॥ జి. రామపరెడ్డి,
తి. 20-9-75 స్పెషల్ ఆఫీసర్.

ఎడ్యుకేషనల్

ఎస్. కె. బి. ఆర్. కళాశాల,
అమలాపురం. (ఏస్: 533201)

దిగువ ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ మరియు సెకండ్ క్లాసు పోస్టు గ్రాడ్యుయేట్లు (సంబంధించిన సబ్జక్టులో 50% మార్కులకు పైగా వచ్చినవారు) మాత్రమే దరఖాస్తు చేయాలి. మర్కంటైల్ లా లో రెక్వరడు—లా డిగ్రీ (ఆంధ్ర యూనివర్శిటీ లేదా గుర్తింపబడినదిగా)లో పోస్టు గ్రాడ్యుయేట్—బోధన తెలుగులో జరుగును.

దరఖాస్తులు దిగువ సంతకము వారికి 12-9-1975 తేదీ శుక్రవారం సాయంత్రము గం. 5-00 లు లోగా చేరునట్లు పంపాలి. దరఖాస్తుదారులు రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్శిటీ: వాల్తేరు మరియు డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్, తూర్పు గోదావరి, కాకినాడ వారికి పంపాలి. అట్లు పంపినట్లు దరఖాస్తులో తెలియపర్చాలి.

సర్వీసులో వున్న అభ్యర్థులు ప్రోపర్ చానల్ ద్వారా దరఖాస్తు చేయాలి.

అర్హత గల అభ్యర్థులు మాత్రమే కళాశాల ఆవరణలో 14-9-75 ఆదివారం మధ్యాహ్నం 1-00 గంటకు గవర్నింగ్ బాడీముందు జరిగే ఇంటర్వ్యూకు తమ స్వంత ఖర్చులపై హాజరుకావాలి. ప్రత్యేకంగా ఇంటర్వ్యూ కార్డులు జారీ చేయబడవు.

ఎన్నికయిన అభ్యర్థులు వెంటనే చేరవలయును.

అమలాపురం. (ఎం. సుబ్బారావు)
తేదీ 1-9-1975. కరస్పాండెంట్.

స్వయంసహాయంతో చెరువు పునరుద్ధరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 2—భీమునిపట్నం సమితిలోని కొత్తవాడ గ్రామం ప్రజలు స్వయం సహాయంలోను, శ్రమదానంలోను గ్రామంలో వ్యవసాయ నీటి వనరుగా వున్న ఒక చెరువును గత వారంలో 500 మీటర్ల పొడవు, 1.5 మీటర్ల ఎత్తుగల కరకట్ట పోసి చెరువులోని ఇసుక మేటను తొలగించి, ఒక వీడర్ కాలువనుకూడా త్రవ్వి వినియోగంలోకి తెచ్చారు. దీనిని భాగవతయ్య చెరువు అని పిలుస్తుంటారు.

ఈ చెరువు ఆయకట్టు క్రిందవున్న 50 హెక్టార్ల భూమి తరిగి సాగులోకి వస్తుంది. చెరువులో ఇటీవల ఇసుక మేట వేయడంవల్ల అది నిరుపయోగంగా వున్నది.

ఈ చెరువును ఉపయోగంలోకి తీసుకొనడానికి నిర్ణయించిన కార్యక్రమం అమలుకు అయిదువేల రూపాయల మొత్తం ఖర్చు కాగలదని అంచనావేశారు. గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని స్వయంసహాయంతోను, శ్రమదానంతోను పూర్తిచేసి ఆదర్శ ప్రాయులయ్యారు.

ఆర్థిక కార్యక్రమానికి ముమ్మిడివరం సమితి సభ్యుల మద్దతు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, సెప్టెంబరు 2— ముమ్మిడివరం పంచాయతీసమితిసభ్యులు ఇటీవల జరిగిన సమితి సర్వసభ్య సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రూపొందించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంపట్ల మద్దతుప్రకటిస్తూ తీర్మానాన్ని ఆమోదించారు.

ఈ ఆర్థిక కార్యక్రమం అమలుకు తోడ్పడేందుకు వారు నిశ్చయించారు.

సమితి స్థాయీ సంఘాలకు సభ్యుల ఎన్నిక

సమావేశంలో సమితి స్థాయీ సంఘాలకు జరిగిన సభ్యత్వ ఎన్నికలో శ్రీయుతులు నక్కా అర్జున, నిట్టల భరతరావు సభ్యులుగా ఎన్నికయ్యారు.

శ్రీ ఏడిద చక్రపాణిరావు శ్రీమతి ముదునూరి నారాయణమ్మ కో ఆప్ట్ సభ్యులుగా నియమితులయ్యారు. సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. చిరంజీవి దాబు అధ్యక్షత వహించారు.

అమలాపురంలో కండ్ల కలక

అమలాపురంలో కండ్లకలక వ్యాధి ప్రబలింది. ఇక్కడి పెక్కుమంది చిన్నలు ముఖ్యంగా విద్యార్థులు, పెద్దలు ఈ వ్యాధి ప్రభావానికి లోనైనారు.

సత్తుపల్లిలో 7.5 లక్షలతో 30 పడకల ఆస్పత్రి

—ఆరోగ్య మంత్రి శ్రీ రాజమల్లు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, సెప్టెంబరు 2—సత్తుపల్లిలో 30 పడకలతో తాలూకా ఆస్పత్రి భవనం నిర్మాణానికి ప్రభుత్వం 7.5 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు వెల్లడించారు.

70 వేల ఖర్చుతో నిర్మించిన ఆస్పత్రి భవనానికి నిన్న ఉదయం సత్తుపల్లిలో ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

ఏడున్నర లక్షలతో నిర్మించే 30 పడకల భవన నిర్మాణం త్వరలో ప్రారంభం కాగలదని, ఆ ఆస్పత్రికి అవసరమైన పారమెడిగ్రని కొనుగోలు చేయడం జరిగిందని కూడా శ్రీ రాజమల్లు చెప్పారు. త్వరలో అవసరమైన సిబ్బందిని కూడా నియమించనున్నట్టు ఆయన తెలియజేశారు.

గ్రామీణ ప్రాంతాలలో ప్రసూతి కేంద్రాల నిర్మాణానికి పదమ్యులు రెండు లక్షల రూపాయలు విలువమే మిగతా 2.5 లక్షల రూపాయలను ప్రభుత్వం సమకూర్చగలదని ఆయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ నియంత్రణకార్యక్రమాలను యుద్ధప్రాతిపదికపై అమలు జరపాలని ఆరోగ్య శాఖాధికారులకు శ్రీ రాజమల్లు సలహా ఇచ్చారు.

కల్లూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పై. రంగారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. సభలో శ్రీయుతులు జె. కొండిలరావు, జిల్లా కలెక్టరు శ్రీ వి.వి. ఆర్.కె. ప్రసాద్, కివన్‌రావు, జిల్లా ఆరోగ్యశాఖాధికారి ఒంకార్ ప్రభృతులు ప్రసంగించారు.

గ్రామ సర్పంచ్ శ్రీ జి. నరసింహారావు స్వాగతం చెప్పారు. తాలూకా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. రామారావు వందనసమర్పణ చేశారు.

ఈ ఉత్సవానికి డి. ఆర్. ఓ. శ్రీ వి. కె. అగ్నిహోత్ర, పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. సదాశివరావు, శాసనసభ్యులు శ్రీమతి డి. వెంకటరామమ్మ, జలగం ప్రసాద్, జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు యు. సత్యం, అశ్వారావుపేట సమితిఅధ్యక్షుడు శ్రీరామారావు ప్రభృతులు హాజరైనారు.

ఎర్రకాల్వకు వరదలు

ప్రజలకు అధికారులహెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 2— ఎర్రకాల్వకు వరదవచ్చిందని, అప్రమత్తంగా వుండవలసిందిగా దాని ప్రక్కగ్రామాల ప్రజలకు పబ్లిక్‌వర్క్స్ శాఖ అధికారులు హెచ్చరించారని రహస్యిల్లార్ మహమ్మద్ మీర్ షరీఫ్ తెలియజేశారు.

సోమవారం నుంచి నందమూరు వరకు వరి పొలాలు జలమయమైనట్టు తెలుస్తున్నది. కొల్లేరు సరస్సు నీటి మట్టం కూడా పెరుగుతున్నదని, ఆ ప్రాంతం ప్రజలను హెచ్చరించారని ఇక్కడ తెలియవచ్చింది.

భారీ వర్షాలు

తాడేపల్లిగూడెంలో ఆగస్టు నెలలో 358 మిల్లీమీటర్ల వర్షం పడింది. కడచిన సంవత్సరం ఇదే కాలంలో 127 మిల్లీమీటర్ల వర్షం పడింది.

గత కొద్ది రోజులుగా ఇక్కడ మంచి పోటుగా వర్షాలు పడడంవల్ల పొలాలు పెక్కు ఇబ్బందులకు గురవుతున్నాయి.

లారీ ప్రమాదం: ఒకరి మృతి

తాడేపల్లిగూడెం శివారులో నిన్న ఒక లారీమీదగా పోగా ముప్పుహత్తి రామదాసు అనే 60 సంవత్సరాల వ్యక్తి మరణించాడు. రామదాసు రాచర్ల గ్రామానికి చెందినవాడు. పెంటపాడు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దొంగనోట్ల చెలామణి

ఇక్కడా నూరు రూపాయల దొంగ నోట్లు చెలామణిలో వున్నట్టు తెలుస్తున్నది. ఒక ప్రభుత్వోద్యోగి వ్యాపారులనుంచి వసూలుచేసినడబ్బు బ్యాంకులో జమకట్టడానికి తీసుకొనినిరాగా అందులో నూరు రూపాయల దొంగ కరెన్సీ నోటు ఉన్నట్టు కనుగొన్నాడు.

తప్పుడు తూకాలకు జరిమానా

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 2 — తప్పుడు కొలతలను ఉపయోగించినందుకు కొప్పూడు కోపరేటివ్ మిల్కు సొసైటికి 200 రూపాయలు జరిమానా విధించినట్టు తూకాలు, కొలతల స్థానిక ఇన్‌స్పెక్టర్ శ్రీ వై. అంకినీడు తెలియజేశారు.

ఉక్కు బిల్లెట్స్ ఫాక్టరీకి శంకుస్థాపన

పాత పాల్వంచలో మంత్రి శ్రీ పి. జనారెడ్డిచే

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, సెప్టెంబరు 2—పాత పాల్వంచలో అయిదు కోట్ల రూపాయల ఖర్చుతో పబ్లిక్ రంగంలో నిర్మించే ఉక్కు బిల్లెట్స్ ఫ్యాక్టరీకి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. జనారెడ్డి మొన్న శంకుస్థాపన చేశారు.

తొలుత రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం, ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ రామచేషయ్య ప్రాజెక్టు ఇంజనీరు శ్రీ మోహన్‌రావు ప్రభృతులు రాష్ట్రమంత్రి శ్రీ జనారెడ్డి స్వాగతంచెప్పి ఆయనను ప్రాజెక్టు స్థలందగ్గరకు తీసుకొని వెళ్ళి, దానిని గురించి వివరించారు.

అనంతరం మంత్రి శ్రీ జనారెడ్డి కొత్తగూడెం ధర్మల్ స్టేషన్‌ను, కిన్నెరసాని డామును, ఫెర్రోసిలికన్ ఫ్యాక్టరీని సందర్శించారు.

సింగరేణి కాలరీస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. వి. రామన్, ఖమ్మం కలెక్టర్ శ్రీ పి. వి. ఆర్. ప్రసాద్, శాసనసభ్యుడు శ్రీ నిహెచ్. రాజయ్య, శ్రీ ఎ. కృష్ణమూర్తి, శ్రీ రాజారెడ్డి ఎరిగ్రేషన్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె. కె. సింగల్, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ పి. కె. రావు తదితర జిల్లాఅధికారులు, అనధికారులు మంత్రివెంట వున్నారు.

కొత్తగూడెంలో రుటుంబ నియంత్రణ కార్యక్రమాలు

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కొత్తగూడెం శాఖ ఆధ్వర్యాన కొత్తగూడెంలో ఏర్పాటైన రుటుంబ నియంత్రణ కార్యక్రమాలను రాష్ట్ర పరిశ్రమల మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

సింగరేణి కాలరీస్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ టి.ఎన్. రామన్ కాలరీస్ ఆస్పత్రిలో ఏర్పాటైన వైద్యుల పునశ్చరణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ శ్రీ వి.ఎల్. కర్వాంచే అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ టి.ఎన్. రామన్ ప్రసంగిస్తూ ప్రతి కార్మికుడు సంతాన నిరోధానికి చికిత్స చేయించుకొనాలని కార్మికులను విజ్ఞప్తి చేశారు.

ఆ విధంగా చికిత్స చేయించుకున్న ప్రతి కార్మికునికి నగదు బహుమతి బదులు వెయ్యి రూపాయల మేరకు జీవిత బీమా పాలసీ ఇవ్వడం జరుగుతుందని ఆ పాలసీ ప్రీమియమ్‌ను సంస్థ చెల్లిస్తుందని దీనివల్ల అతనికి ఎంతో ప్రయోజనం వుంటుందని అన్నారు.

కంపెనీ చేపట్టిన ఈ పథకం వెంటనే అమలులోకి వస్తుందని శ్రీ రామన్ ప్రకటించారు.

పబ్లిక్, ప్రైవేటు రంగాలలోని ఇతర పరిశ్రమలు ఈ పథకాన్ని అమలు పరిచేటట్టు చూడవలసిందిని ఆయన పంత్రిని కోరారు.

సభలో ఖమ్మం కలెక్టర్ శ్రీ పి.వి. ఆర్.కె. ప్రసాద్ ప్రసంగిస్తూ ఈ కార్యక్రమం అమలుకు జిల్లా పాలనయంత్రాంగం సహకరించు సహకారాలు పుంజేటట్టు చూస్తానని హామీ ఇచ్చారు.

తొలుత చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామమోహన్‌రావు అతిథులకు స్వాగతం చెప్పారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ జయరామారావు వందన సమర్పణ చేశారు.

తరువాత రాష్ట్ర మంత్రి శ్రీ జనారెడ్డి ఎల్. టి. రూమ్‌కు ప్రారంభోత్సవం చేశారు. యస్వీకేమైకా గని సూపర్వైజర్ శ్రీ సి.ఎన్. కృష్ణస్వామి వందన సమర్పణ చేశారు.

అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

ఒంగోలులో 110 బస్తాల సిమెంట్ స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, సెప్టెంబరు 2— జిల్లా సప్లయి ఆఫీసరు శ్రీ ఎం.ఎస్. రహిమాన్ నిన్న ఇక్కడ టొమ్మిరెట్టి కన్నయ్య గిడ్డంగినుంచి రెండువేల రూపాయల విలువ చేసే 110 బస్తాల సిమెంటు స్వాధీనం చేసుకొన్నారు.

బోగస్ కార్డులను సృష్టించి కన్నయ్య హెచ్చుధరలకు సిమెంటు విక్రయిస్తున్నట్టు ఆరోపించబడింది.

టంగుటూరు రైస్‌మిల్లులో ఆహార ధాన్యాల స్వాధీనం

కంట్రోల్ ఉత్తర్వులను ఉల్లంఘించినందు టంగుటూరులోని శ్రీ వెంకటేశ్వర రైసుమిల్లునుంచి శ్రీ రహిమాన్ అయిదువేల రూపాయల విలువగల ఆహార ధాన్యాలనుకూడా స్వాధీనం చేసుకొన్నారు.

ముంగిళ్ళ పథకం

రాజమండ్రి లయన్ లేడీస్ క్లబ్బుకు కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

రాజమండ్రి, సెప్టెంబరు—2 స్థానిక లయన్స్ లేడీస్ ఆగిలరీ సమావేశం మొన్న డి. ఎస్. అప్పారావు మెమోరియల్ హాల్ శ్రీ వీరేశలింగం సర్కిల్ సెంటర్‌లో శ్రీపతి డి.వద్దిని అధ్యక్షతన జరిగినది. ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు:

శ్రీమతి నిహెచ్. ప్రభావతి, అధ్యక్షులు. శ్రీమతి జి. వి. రమణమ్మ ఉపాధ్యక్షులు, శ్రీమతి వి. కృష్ణకుమారి కార్యదర్శి, శ్రీమతి ఎ. హేమలత సంయుక్త కార్యదర్శి, శ్రీమతి ఎ. సి. వి. త్రివేదీ కోశాధికారి.

శ్రీమతులు ఎస్. వి. ఎల్. రంగనాయకమ్మ, పి. కుసుమ, నిహెచ్. శాంతి ప్రభృతి, పి. రాధిక, వి. అరుణకుమారి, ఎస్. లక్ష్మీదేవి డైరెక్టర్లు.

పల్లెలు - బస్తీలు

కర్నూలు

కర్నూలు తాలూకా తుంగభద్ర పాడు గ్రామంలోని ముగ్గురు క్రైస్తవ యువకులు సర్వ శ్రీ ఇమాన్యుయేల్, ఏసన్న, జయరాజు మొన్న స్వచ్ఛందంగా హిందూ మతాన్ని స్వీకరించారు. విశ్వహిందూ పరిషత్తు రాష్ట్రశాఖ సహాయ కార్యదర్శి శ్రీ సోమయాజులు ఆ ముగ్గురిని హిందూ మతంలోకి ఆహ్వానించినవారికి కృష్ణయ్య, వాగరాజు, సుంకన్న అని నామకరణం చేశారు.

రాజమండ్రి

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఇంటిగ్రేటెడ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి. వి. సుబ్బారావు విద్యామంత్రికి ఇటీవల పంపిన విజ్ఞాపనలో ఆంధ్ర యూనివర్సిటీ కళాశాలలో ఇంటర్నల్ ఎసెస్‌మెంటును ప్రవేశపెట్టిన దృష్ట్యా కళాశాలల అధ్యాపకులు ప్రయోగపేట ట్యూషన్లు చెప్పకుండా నిరోధించవలసినని. అలా చేయకపోతే ట్యూషన్‌లో చేరని విద్యార్థులకు జరిగే కలిగే ప్రమాదం వున్నదని తెలిపారు.

జి. మామిడాడ

తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి పురం తాలూకా గొల్లల మామిడాడ గ్రామంలో కాకినాడకు శ్రీ ద్వారంపూడి సత్యనారాయణరెడ్డి ముగ్గురు హరిజనులను, ఏడుగురు మోకరజిన తరగతులను చెందిన సైకిళ్ళు రిక్షా పుల్లర్స్ కోపరేటివ్ సొసైటీ సభ్యులకు ఇటీవల సైకిళ్ళు రిక్షాను పంచిపెట్టారు. రాకినాడ డివిజనల్ కోపరేటివ్ ఆఫీసరు శ్రీ డి. సత్యనారాయణమూర్తి సందర్శనంగా జరిగిన సభకు అధ్యక్షత వహించారు పంచాయతీ సర్పంచ్ శ్రీ ఎస్. వెంకటరెడ్డి వందన సమర్పణం చేశారు.

పెద్దాపురి

ఇటీవల శ్రీకాకుళం జిల్లా పెద్దాపురి మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ కె. రామప్రసాద్, దొరికి పట్టుబడ్డారు అనే ఆపాదిత దుర్గాహత్యను నిరసిస్తూ, జీవ వృత్తిని ప్రోత్సహించాలనే నినాదంతో ఊరేగింపు పాగారు 75 లు, మిగిలిన జీవులకు ఒక్కొక్కరికి రు 25 లు జరిమానా విధించారు. చాకచక్యంగా జీవగృహంపై దాడి జరిపి, చేరగట్టిన, రు 518 లు నగదును పట్టుకొన్నందుకు పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కేదరుమార్‌రాజుకు వంద రూపాయలు, మిగిలిన పోలీసు అధికారులకు రు 250 లను బహుమానం ఇచ్చారు.

గిద్దలూరు

ఇటీవల ప్రకాశంజిల్లా గిద్దలూరు శ్రీ వివేకానంద అర్ట్సు సైన్సు కాలేజీలో జాతీయ సామాజిక సేవా విభాగానికి ప్రిన్సిపాల్ శ్రీ పి. ఇ. సుందరరాజు ప్రారంభోత్సవం చేశారు. జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ పి. నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

బొల్లాపల్లి

గిద్దలూరు తాలూకా బొల్లాపల్లిలో ఆర్.డి.ఓ. శ్రీఅబీద్ అధ్యక్షతన ఇటీవల జరిగిన సభలో ప్రకాశం జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ నుత్తుముల రామచంద్రారెడ్డి హరిజనులను, ఇతరులను 112 పట్టాలను పంచారు. శ్రీ డి. జయరామిరెడ్డి వందన సమర్పణం గావించారు.

ఆగ్నేయ రైల్వే

ఆరలు, పాడువా, కోరాపుట్, జగదల్‌పూర్ మరియు కిరందుల్ స్టేషనులలో టీ-స్టాల్సు

ఆరలు, పాడువా, కోరాపుట్, జగదల్‌పూర్ మరియు కిరందుల్ స్టేషనులలో సంవత్సరమునకు ఒక్కొక్క స్టేషనుకు రు. 360/—లు రైల్వేకు ఫీజు చెల్లింపుపై టీ స్టాల్సు నడుపుకొనుటకు ఆసక్తిగల నిరుద్యోగులు, వాస్తవమైన వెండర్లయొక్క కోపరేటివ్ సొసైటీలు, రిజిస్టర్డు ఉమెన్స్ ఆర్గనైజేషన్ వగైరాల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. నిర్ణీత దరఖాస్తు ఫారములు దిగువ సంతకము వారిని కార్యాలయమునుండి కార్యాలయము పనిచేయు ఏరోజునైనా పొందవచ్చును. అందుకుగాను స్వయంగా పొందవలసిన రు. 2/— రిజిస్టర్డు పోస్టుద్వారా పొందగోరినచో రు. 3-75 లు చెల్లించాలి.

పూరిచేయబడిన దరఖాస్తులు అన్ని డాక్యుమెంట్లతో సహా రిసెప్షనుకు ఆఖరు రోజు 20-9-1975 అయివున్నది. ఆ తర్వాత చేసుదరఖాస్తులు పరిశీలించబడవు.

రైల్వేయొక్క నిబంధనలు మరియు షరతులు నిర్ణీత దరఖాస్తుఫారములకు జతపరచబడలేదు.

డివిజనల్ రెవిన్యూ
సూపరింటెండెంట్
వాల్తేరు

విజయ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీస్: శ్రీనివాస్, బోడెమూడి వారివీధి, సూర్యారావుపేట, పోస్టు బాక్స్ నెం. 818
విజయవాడ-2

ప్రకటన

ఈ కంపెనీ యొక్క పన్నెండవ వార్షిక సాధారణ సమావేశము తి. 30-9-75 సమంగళవారం సాయంత్రం గం॥ 4-00 లకు కంపెనీ యొక్క విజయవాడలోని రిజిస్టర్డు ఆఫీసులో జరుగునని ఇందుమూలముగా తెలియజేయబడినది.

రెగ్యులర్ నోటీసు, బ్యాలన్సు షీటు మరియు 1975 మార్చి 31 వ తేదీలో అంతమగు కాలమునకు ప్రాఫిట్ అండ్ లాస్ అక్కౌంటు మొదలగునవి సభ్యులకు విడిగా పంపబడుచున్నవి.

కంపెనీయొక్క వాటా బదిలీ రిజిస్టర్లు తి. 16-9-75 నుండి 30-9-75 వరకు (రెండు రోజులు కలుపుకొని) మూసివేయబడును.

సమావేశమునకు హాజరై ఓటు చేయుటకు హక్కు కలిగిన ఏ సభ్యుడైనను మరియొక వ్యక్తిని తన వక్తముగా నియమించుకొనుటకు హాజరై ఓటుచేసే నిమిత్తం ప్రాక్సీగా నియమించు కొనవచ్చును. ప్రాక్సీ సభ్యునిగా నుండనవసరములేదు.

(బోర్డు ఆజ్ఞపరకు)
విజయవాడ, తి. 8-8-75 } (సం) చుమ్మగంటి పద్మనాభం
మేనేజింగ్ డైరెక్టరు

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, హైదరాబాదు

పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంట్, మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్, రైల్వేలో రిజిస్టరు కాబడిన కంట్రాక్టర్లు లేక ప్రసిద్ధిచెందిన సంస్థలనుండి దిగువ పేర్కొనబడిన పనులు చేయుటకు సీలుచేయబడిన టెండర్లు పిలువబడుచున్నవి.

వరుస నెం.	పని యొక్క పేరు	పనియొక్క సుమారువిలువ	టెండరు ఫారం వెల (రూ.)	ఇ.ఎం.డి. మొత్తం	కంట్రాక్టు తరహా	పూర్తి చేయవలసిన కాలం	టెండర్లు అందజేయవలసిన తేదీ
1	2	3	4	5	6	7	8
1.	సివిల్ పనులు: గుంటూరు జిల్లా రేపల్లెనందు గోదాములు నిర్మించుట.	రు. 1,54,000	రు.పై. 30-00	రు. 3,850	K2	అరు నెలలు	
2.	నల్లగొండ జిల్లా హుజూర్ నగర్‌నందు గోదాములు నిర్మించుట.	1,25,000	30-00	3,125	K2	"	
3.	కర్నూలు జిల్లా కర్నూలు నందు గోదాములు నిర్మించుట	1,43,000	30-00	3,575	K2	"	

1. టెండరు డాక్యుమెంటు తి. 1-9-75 నుండి 10-9-75 వరకు, 5-9-13, నైఫాదాద్, హైదరాబాదు-4 నందలి ఆంధ్రప్రదేశ్ స్టేట్‌వేర్ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయము పనిచేయు దినములందు పనిచేయుచోటలో స్వయముగాగాని, పోస్టుద్వారాగాని పొందవచ్చును. టెండరు షెడ్యూలుయొక్క ధర డిమాండ్ డ్రాఫ్టు రూపంలో మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్‌వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వారి పేరగాని లేక సొమ్ము రూపములోగాని కట్టవలెను.
2. సీలువేయబడిన కవర్లలో ఉన్న టెండర్లు తి.

స్మృత్యంజలి

సహృదయులు, స్నేహశీలి సోదర అధ్యాపకులు నడుపల్లి శ్రీహరి సత్య నారాయణ B A.,BEd., గారికి హృదయపూర్వక స్మృత్యంజలి.

ఇట్లు,
సోదరఅధ్యాపక బృందము,
శ్రీ పోసాని నరసింహారావు చౌదరి ఉన్నత పాఠశాల, గొల్లపూడి.

జననము:1-5-1938,మరణము:3-8-1975

నిర్యాణము

ది. 29-8-75 తేదీని నా సోదరుడు బూరుగుపల్లి శ్రీరాములు B A.B.L., (ఇన్స్పెక్టర్, ఓరియంటల్ ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ) స్వర్గస్థులై నట్లు తెలియపరచుటకు చింతించుచున్నాము. పెద్దకర్మ ది. 8-9-75 తేదీని తణుకులో మా స్వగృహమందు జరుగును.

ఇట్లు,
బూరుగుపల్లి సత్యనారాయణ,కుటుంబసభ్యులు,బంధుమిత్రులు

జనసం: 6-8-25, మరణం: 29-8-75

రైతు సోదరులారా !

ప్రఖ్యాతిచెందిన రష్యన్ (కొలాబ్రేషన్) ట్రాక్టర్లు

హర్ష

మీకు సేవచేయుటకు ప్రవేశపెట్టబడినవి



హర్ష T25 AI ట్రాక్టరు విశిష్టత :

★ 2 సిలిండర్లు, 4 స్ట్రోకు డీసిల్ ఇంజన్‌తో [25.5 హెచ్.పి.] అమర్చబడినది.

★ రష్యావారి సాంకేతిక సహకారంతో ఇటి 14వ సహనాలో అన్ని రకముల వ్యవసాయ పనులు చేసేందుకు వీలుగా తయారుచేయబడినది.

★ అత్యంత ఆధునాతనమైన సహనాలో గేర్ టైపు పంపు అమరిక కలిగి, తేలికగాను వెంట వెంటనే పనిచేయగల హైడ్రాలిక్ లిఫ్ట్ అమర్చబడినది.

★ హర్ష ట్రాక్టరు అమిత శక్తి కలిగి అతి తక్కువ ఇంధనము ఖర్చుతో పనిచేయును.

అన్ని రకముల ట్రాక్టర్లకు వ్యవసాయ పరికరములు, స్పేరులర్సు, స్పేరుపార్టు లభించును. సర్వీసు మా ప్రత్యేకత

కృష్ణా, పశ్చిమ గోదావరి, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు డీలర్లు :

నవభారత్ అగ్రికల్చరల్ & కమ్మర్షియల్ కార్పొరేషన్,

ప్రకాశంరోడ్, విజయవాడ–2. ఫోన్ : 74199

అంతర్రాష్ట్ర విద్యాలయాల మహిళా క్రికెట్ పోటీలు

రాజకోటలో నిర్వహణకు ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2— దేశంలో మొట్టమొదటిసారిగా రాజకోటలో అంతర్రాష్ట్ర విద్యాలయ మహిళా క్రికెట్ పోటీలు జరుగనున్నాయి. భారత క్రికెట్ చరిత్రలో మొట్టమొదటిసారిగా జరగనున్న ఈ పోటీలు స్వర్గీయ కె. సి. నాయుడు మహా కె శ్రీమతి చంద్రానాయుడు కృషి ఫలితమే.

శ్రీమతి చంద్ర క్రికెట్ క్రీడాకారిణి మాత్రమే గాక పేజుల్ టెన్నిస్ ఛాంపియన్ కూడా. ఆమె ఇంధోర్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వంనుంచి ఆమె పెక్కు పతకాలు, అవార్డులు గెలుపొందారు. అంతర్విశ్వవిద్యాలయ స్త్రీల క్రికెట్ పోటీల కోసం శ్రీమతి చంద్రానాయుడు తన తల్లి శ్రీమతి గుణవతి పేరిట మూడు వేల రూపాయల షీల్డు ఏర్పాటుచేశారు.

ఈ కృషిలో శ్రీమతి చంద్రకు స్వర్గీయ కె. సి. నాయుడు స్నేహితుడు, పేసీస్ సహకారి సంపాదకుడుఅయిన శ్రీ కె.వి. గోపాలరత్నం లోక్ సభ్యులు. ఆయన అందరికీ సమాచారం పంపి ఈ క్రికెట్ పోటీలను ఏర్పాటు చేస్తున్నారు.

ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ లలో వేరే ఆట దేశాలలో మహిళా క్రికెట్ జట్టులు వున్నాయి.

ఇండియాలో మహిళల క్రికెట్ కిరణం క్రితమే ప్రారంభమైన విషయం పాఠకులకు విదితమే. కేరళకు చెందిన ఒక మతాధికారి మహిళా క్రికెట్‌కు ప్రవేశపెట్టారు.

ఇండియాలో ప్రస్తుతంవున్న మహిళా క్రికెటర్లలో శ్రీమతి చంద్రానాయుడు, ప్రవాజ్‌ముస్తాజ్ అన్నపూర్ణ, మహాలక్ష్మి ప్రభృతులు వున్నారు.

కొంతకాలం క్రితం ఢిల్లీ మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్‌గా తెలుగు బాలిక మిస్ మంజు వుండేవారు. ఆమె ఇటీవలనే మరణించారు. ఓవర్ బౌలింగ్ పద్ధతిపై స్త్రీలకు క్రికెట్ పోటీలు ఈమధ్యనే జరిగాయి.

ఇంగ్లండ్ జట్టుపై ఇండియా విజయం

ఎడిన్‌బర్గ్, సెప్టెంబర్ 2— ప్రపంచ మహిళా హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలలో భారత జట్టు నిన్న బ్రిటన్, వేల్స్ కంబైన్డ్ జట్టును 1–0 గోలుల తేడాతో ఓడించింది.

భారత జట్టు కెప్టెన్ అజిత్‌కౌర్ ఆట ఆఖరి క్షణాలలో గోలుచేసి తన జట్టుకు విజయం చేకూర్చింది

నాల్గవ క్రికెట్ టెస్టులో ఇంగ్లండ్ గడ్డు స్థితి

లండన్, సెప్టెంబర్ 2— ఇంగ్లండ్, ఆస్ట్రేలియాల మధ్య జరుగుతున్న నాల్గవ క్రికెట్ టెస్టు పోటీలో ఇంగ్లండ్ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నది.

మొదటి ఇన్నింగ్సులో 191 పరుగులకే అవుటయి, "ఫాలో ఆన్" అయిన ఇంగ్లండ్ జట్టు నిన్న ఆట ముగిసేసరికి రెండవ ఇన్నింగ్సులో వికెట్ నష్టానికి 179 పరుగులు చేసింది. అంటే ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్ స్కోర్ కంటే ఇంకా 162 పరుగులు వెనుకబడివుంది.

స్కోర్ వివరాలు: మొదటి ఇన్నింగ్స్: ఆస్ట్రేలియా 532 (లాయ్డి వికెట్లకు డిక్లేర్), ఇంగ్లండ్ 191 పరుగులు. రెండవ ఇన్నింగ్స్: ఇంగ్లండ్‌చే వికెట్ నష్టానికి 179 పరుగులు.

గ్రాండ్ ప్రిక్స్ టెన్నిస్ పోటీలు

నవంబర్ 17 నుంచి కలకత్తాలో ప్రారంభం

కలకత్తా, సెప్టెంబరు 2— దాదాపు 365 వేల రూపాయల మేరకు బహుమతులు అందజేసే గ్రాండ్‌ప్రిక్స్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు నవంబర్ 17 నుంచి 23 వ తేదీవరకు ఇక్కడ "సిర్రిమ్" సింథటిక్ టెన్నిస్ కోర్టులో జరుగనున్నాయి.

కైకలూరులో బాల బాలికలకు ఆటల పోటీలు

కైకలూరు, సెప్టెంబరు 2—కృష్ణాజిల్లా కైకలూరు తాలూకా స్థాయిలో అఖిల భారత ఆటలపోటీలు ఈ నెల 6, 7, 8, తేదీలలో నిర్వహించవలసిన తహశీల్దారు, కమిటి చైర్మన్ శ్రీ కె. శేషావలంపిళ్లై అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయించారు.

16 సంవత్సరాలలోపు బాల బాలికలు మాత్రమే ఇందులో పాల్గొనడానికి అర్హులు.

పాల్గొనదలచినవారు తమ దరఖాస్తులను తహశీల్దారుకు పంపవచ్చు.

కబడ్డీ, వాలీబాల్, కోకో ఆటలలో, పరుగు, లాంగ్‌జంప్, పోల్‌జంప్ మొదలయిన క్రీడలలో పోటీలనునిర్వహిస్తారు.

వి. ఎ. పి. ఆర్. ఓ. శ్రీ ఆర్. సుబ్బారావు, డిప్యూటీ తహసిల్దారు శ్రీ వై. వెంకటేశ్వరరావు సమితుల అధ్యక్షులు శ్రీ నంబూరి వెంకట నరసింహరాజు, శ్రీ బొప్పన జోగేశ్వరరావు ఆనరరీ చైర్మన్‌లుగా. వి. డి. ఓ. లు శ్రీ ఎం. వి. అప్పారావు, శ్రీ ఎస్. అజీజుద్దీన్‌లు వైస్-చైర్మన్‌లుగా వ్యవహరిస్తారు.

ఇండియాకు 70 వేల బేళ్ళ పాకిస్తాన్ ప్రత్తి

కరాచి, సెప్టెంబర్ 2—ఇండియా-పాకిస్తాన్‌లమధ్య గత సంవత్సరం నవంబరులో జరిగిన వాణిజ్య ఒప్పందం ప్రకారం అమ్మవలసిన రెండు లక్షల బేళ్ళ ముడిప్రత్తిలో పాకిస్తాన్ ఇండియాకు 70 వేలబేళ్ళ ప్రత్తిఅమ్మినట్టు మొన్నఇక్కడి అధికారులు ప్రకటించారు.

స్వంతఇళ్ళు వున్న ఉద్యోగులకు రాయితీల ఉపసంహరణ

ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2— మున్సిపల్ పరిహద్దుల లోపల ఉద్యోగంలో వుండి అక్కడ స్వంత ఇళ్ళు వున్న వారికి ప్రభుత్వం రాయితీ అద్దెతో ఇళ్ళ సౌకర్యం కల్పించే పద్ధతిని ఉపసంహరించుకోవాలని కేంద్రప్రభుత్వం నిశ్చయించింది.

అటువంటి ఉద్యోగులు మూడు నెలల లోపల ప్రభుత్వం తమకు ఇచ్చిన ఇళ్ళ నుంచి ఖాళీ చేయాలని అధికార ప్రకటన నుబట్టి తెలుస్తున్నది.

అయితే ఈ నిర్ణయం ఉచితంగా నివాస సౌకర్యం లభించే ఉద్యోగులకు వర్తించదు.

విపణివీథి

వెండి, బంగారం ధరలు

బొంబాయి, సెప్టెంబరు 2—

బంగారం స్టాండర్డ్	538-00
వెండి (996)	1230-00
(.916)	1210-00

మద్రాసు, సెప్టెంబరు 2—

బంగారంస్టాండర్డు పదిగ్రాములు	554-00
వెండి కిలో	1240-00
పదిగ్రాములు	12-50

ధాన్యం

విజయవాడ, సెప్టెంబరు 2—

మసూరి	120-00
అమ్ముళ్ళు	100-33
దియ్యం మసూరి	216-00
అమ్ముళ్ళు	185-00

గుడివాడ, సెప్టెంబరు 2—

మసూరి ధాన్యం	124-00
అమ్ముళ్ళు ధాన్యం	110-00





నేటి ప్రఖ్యాత వైద్యులలో ఒకరు

పళని డాక్టరు కాళిమిత్రు RMP

(ind) V. V. C. A. M. I. H.

మీ పట్టణానికి విచ్చేస్తున్నారు.

అన్ని రకముల పురుష వ్యాధులు, ఉబ్బసం, చర్మ వ్యాధులు, పైల్సు, గాస్ట్రబుల్ మరియు అన్ని రకముల జబ్బులకు స్వయంగా చికిత్స చేస్తారు.

ఒక నెల దినముల చికిత్సకొరకు
మైక్షాను సెట్టు రు. 90-00
అస్తమా సెట్టు రు. 124-00
చర్మ వ్యాధులకు సెట్టు రు. 92-00

మద్రాసు బ్రాంచి: నెం. 45. నైనయప్పన్ వీధి, వన్నడి (ఫోను: 21448) మద్రాసు-1 లోని మా గ్రామీణ డాక్టర్లను ప్రతినెల 1 నుండి 7 వరకు కలసి మందులు పొందవచ్చు.

ప్రతినెల మా డాక్టర్లను దిగువ ప్రదేశములలో కలుసుకోవచ్చును.

ప్రతి నెల	తేదీ	
విజయవాడ :	4	శ్రీ లక్ష్మీవిలాస్ (మోడరన్ కేఫ్), బీసెంట్ రోడ్డు, గవర్నరుపేట. ఉ॥ 9-00 నుంచి సా॥ 4-00 వరకు
గుంటూరు :	5	ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్ రోడ్ ఉ॥ 9-00 నుంచి సా॥ 3-00 గంటలవరకు
నెల్లూరు :	6	శ్రీ కోమలా లడ్డి. జె. డి. వీధి. ఉ॥ 9-00 నుంచి సా॥ 4-00 గంటల వరకు
తిరుపతి :	7	హోటల్ భీమాస్, రైల్వే స్టేషనువద్ద ఉ॥ 9-00 నుంచి మ॥ 12-00 గంటల వరకు
చిత్తూరు :	7	ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హైరోడ్. మ॥ 2-00 నుంచి సా॥ 6-00 వరకు

PALANI SIDDHAR MEDICAL HALL

Phone 51. PALANI 5245 1. Tamilnadu Gramsi Siddhar

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao Resident Editor : Nandury Ramamohana Rao.

రేపే విడుదల!

ఈదిగువకేంద్రములలోఉదయం ఆటతోప్రారంభం!

మహోజ్జ్వల సాంఘిక వర్ణచిత్రం—

ఏవిఎమ్‌వారి

దర్శకత్వం: మురుగన్ కుమరన్

విజయవాడ	–	శ్రీ దుర్గాకళామందిరం
,,	–	శ్రీ వెంకటేశ్వర (ఎ.సి.)
,, (గొల్లపూడి)	–	శ్రీ రామచంద్రపిక్చర్ పేలస్
విశాఖపట్నం	–	శ్రీ సరస్వతి పిక్చర్ పేలస్
,,	–	లీలామహల్
గుంటూరు	–	నాజ్ థియేటర్
నెల్లూరు	–	శేషమహల్
తెనాలి	–	రామకృష్ణా టాకీస్
ఒంగోలు	–	శ్రీవెంకటేశ్వరపిక్చర్‌పేలస్
చీరాల	–	నాజ్ థియేటర్
చిలకలూరిపేట	–	విశ్వనాథ పిక్చర్ పేలస్
మచిలీపట్నం	–	బృందావన్ టాకీస్
గుడివాడ	–	శరత్ టాకీస్
ఏలూరు	–	వెంకటామా టాకీస్
భీమవరం	–	శ్రీ సత్యన్నారాయణ టాకీస్
తణుకు	–	వీరనారాయణ టాకీస్
తాడేపల్లిగూడెం	–	విజయ టాకీస్
అమలాపురం	–	లీలామహల్
పాం కొల్లు	–	లీలామహల్
రాజమండ్రి	–	అశోక్‌మహల్
కాకినాడ	–	థియేటర్ కల్పన
విజయనగరం	–	కల్పన థియేటర్
శ్రీకాకుళం	–	రామకృష్ణ థియేటర్
కర్నూలు	–	చాంద్ టాకీస్
కడప	–	శాయిబాబా మూవీలాండ్
తిరుపతి	–	జ్యోతి టాకీస్
చిత్తూరు	–	ప్రమీలా టాకీస్
బళ్ళారి	–	సంగం
అనంతపురం	–	గౌరీ సినీ కాంప్లెక్సు
హైద్రాబాదు	–	శాంతి (ఎయిర్‌కూల్డు)
,,	–	మీర ,,
సికింద్రాబాదు	–	ప్రశాంత్ ,,
వరంగల్లు	–	సరోజ్ టాకీస్
నిజామాబాదు	–	రమేష్

AVM PRODUCTIONS

మాటలు: ఎన్.ఆర్.నంది పాటలు: డా॥దాశరథి, కొసరాజు సంగీతం: రాజన్-నాగేంద్ర

ముప్పలనేని శేషగిరిరావు సమర్పించు
రవి శంకర్ ఆర్ట్ పిక్చర్స్

అందరూ కలసి సాధించిన అపూర్వ విజయం!
చిత్ర నిర్మాణంలో విప్లవాత్మక విజయం!!

బజారీరౌడీ

ఈస్ట్‌మన్‌కలర్

నిర్మాత: వై.సునీల్ చౌదరి
స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: దాసరి నారాయణరావు

సౌత్ ఇండియా బుకింగ్స్: అనిత్ ప్రభాకర్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్-మైసూర్; నటేశ్ ఫిలిమ్ ఎక్స్ఛేంజ్ ✦ శ్రీ ఫిలింస్

"ఒరిస్సా మరియు నార్త్ ఇండియా: జలజాక్షి పిక్చర్స్, బెర్హంపూర్."